RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో

తెలంగాణ సేన దినపత్రికలో పనిచేయుటకు

విలేకరులు కావలెను

జిల్లా రిపోర్టర్ లు, నియోజకవర్గ రిపోర్టర్ లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లు కావలెను.

9959236324 9951247932

PUBLISHED FROM : HYDERABAD సంపుటి : 10 సంచిక : 345 గురువారం 17 - 07 - 2025 ఎడిటర్ : బొమ్మరబోయున వెంకన్న ముదిరాజ్ అసోసియేట్ ఎడిటర్ : కే రాజేంద్ర ప్రసాద్ పేజీలు : 08 వెల : 2 రూ/-



# ఢిల్లీలో తెలుగు రాష్ట్రాల సీఎంలు భేటీ

- నీటి వ్యవహారాలపై చర్చ
- తెలుగు రాష్ట్రాల నీటి వ్యవహారాలపై ఇరు రాష్ట్రాల సీఎంలతో ప్రత్యేక భేటీ
- చంద్రబాబు, రేవంత్‌రెడ్డితో సమావేశమైన కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్
- దాదాపు గంటన్నర పాటు సమావేశం
- కేంద్రం ఎదుట వాదనలు వినిపించిన ఇరు రాష్ట్రాలు
- ఏపీ ప్రతిపాదించిన పోలవరం ప్రాజెక్టు
- తెలంగాణ ప్రతిపాదించిన 13 అంశాలపై ఈ సమావేశంలో ఇరువురు సీఎంలు చర్చ
- సమావేశానికి ముందు ఆయా రాష్ట్రాల అధికారులతో ఇరువురు సీఎంలు సమావేశమయ్యారు
- శ్రీశైలం డ్యామ్ భద్రతకు తగిన చర్యలు తీసుకోవాలి
- ముఖ్యమంత్రులతో పాటు ఇరు రాష్ట్రాల జలవనరుల శాఖ మంత్రులు,రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులు హాజరు

తెలుగు రాష్ట్రాల మధ్య ఉన్న జల అంశాలపై చర్చించేందుకు తెలుగు రాష్ట్రాల సీఎంలు భేటీ అయ్యారు. దిల్లీలోని శ్రమశక్తి భవన్‌లో కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ ఆధ్వర్యంలో సీఎం చంద్రబాబు, తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి సమావేశమయ్యారు. ఏపీ ప్రతిపాదించిన పోలవరం ప్రాజెక్టుతో పాటు తెలంగాణ ప్రతిపాదించిన 10 అంశాలపై ఈ సమావేశంలో ఇరువురు సీఎంలు చర్చించనున్నట్లు సమాచారం. అలానే ఈ సమావేశానికి రెండు రాష్ట్రాల జలవనరుల శాఖ మంత్రులు నిమ్మల రామానాయుడు, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఇంక ఇరు రాష్ట్రాల సీఎస్‌లు, జలవనరుల శాఖ కార్యదర్శులు, ఇంజినీర్లు హాజరయ్యారు.సమావేశానికి ముందు ఆయా రాష్ట్రాల అధికారులతో ఇరువురు సీఎంలు సమావేశమయ్యారు. భేటీలో లేవనెత్తాల్సిన అంశాలు, సాంకేతికంగా ఇవ్వాల్సిన సమాధానాలపై చర్చించారు. సీఎంలు తమ అధికారిక నివాసాల్లో సుమారు గంటన్నరపాటు సీఎస్‌లు, నీటిపారుదలశాఖ ఉన్నతాధికారులతో సమీక్షించారు.లక్ష్యాలు వివరించేలా సమగ్ర నివేదిక: ఈ సీఎంల సమావేశంలో ఏపీ ప్రధానంగా పోలవరం - బనకచర్ల లక్ష్యాలు వివరించేలా సమగ్ర నివేదిక ఇవ్వనున్నట్లు సమాచారం. సముద్రంలో వృథాగా కలిసే జలాలనే వాడుకుంటామని చెప్పనున్నట్లు తెలిసింది. గోదావరిలో 100 ఏళ్ల సరాసరి ప్రవాహాల గణాంకాలు వివరించనున్నారు. ఏటా 3 వేల టీఎంసీలు సముద్రంలో కలుస్తున్నాయని చెప్పనున్నారు. బనకచర్ల ద్వారా గరిష్ఠంగా 200 టీఎంసీలే తరలిస్తామని చెప్పనున్న ఏపీ దీనివల్ల ఎగువ రాష్ట్రాలకు ఎలాంటి నష్టం ఉండబోదని చెప్పనున్నారు. 11 ఏళ్లుగా తెలంగాణలో కట్టిన ఏ ప్రాజెక్టుకూ అభ్యంతరం చెప్పలేదన్న ఏపీ ఇదే విషయాన్ని కేంద్ర జలశక్తి శాఖ భేటీలో చెప్పనున్నట్లు తెలిసింది. సముద్రంలో వృథాగా కలిసే నీటి వినియోగంలో అపోహలకు తావులేదన్న ఏపీ దిగువ రాష్ట్రంగా వృథా నీటినే వాడుకుంటామని వివరించనుంది. ఇదే విషయాన్ని తెలంగాణ, కేంద్రం అర్థం చేసుకోవాలని స్పష్టం చేయనుంది. 11 ఏళ్లుగా తెలంగాణలో కట్టిన ప్రాజెక్టులను వివరించనున్న ఏపీ ప్రభుత్వం ఎగువ రాష్ట్రంగా వాడుకున్న నీటి వినియోగ ఆధారాలనూ అందించనుంది.కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ అధ్యక్షతన సుమారు గంటన్నర పాటు ఈ సమావేశం జరిగింది. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కేంద్రమంత్రి సమావేశమయ్యారు.గోదావరి - బనకచర్ల ప్రాజెక్టు - మిగతా 2 లో

## కృష్ణా, గోదావరి జలాలు,
# బనకచర్లపై కమిటీ

- తెలుగు రాష్ట్రాల సీఎంల భేటీలో నిర్ణయం
- జల్‌శక్తి శాఖ మంత్రి సారథ్యంలో గంటన్నర పాటు సమావేశమైన తెలుగు రాష్ట్రాల సీఎంలు
- కృష్ణా, గోదావరి జలాలు, బనకచర్లపై కమిటీ ఏర్పాటుకు నిర్ణయం
- రిజర్వాయర్ల వద్ద టెలిమెట్రీల ఏర్పాటుకు అంగీకారం



తెలుగు రాష్ట్రాల మధ్య ఉన్న జల వివాదాలపై చర్చించేందుకు తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు భేటీ అయ్యారు. ఢిల్లీలోని శ్రమశక్తి భవన్‌లో కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ సారథ్యంలో జరిగిన ఈ భేటీ గంటన్నర పాటు జరిగింది. భేటీ ప్రారంభంలో సీఆర్ పాటిల్‌తో పాటు రేవంత్‌రెడ్డి, చంద్రబాబు పరస్పరం గౌరవంగా షేక్‌హ్యాండ్ ఇచ్చుకున్నారు. కృష్ణా, గోదావరి జలాలు, బనకచర్లపై సాంకేతిక నిపుణులు, అధికారులతో కమిటీ ఏర్పాటుకు సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. సోమవారం లోగా కమిటీ ఏర్పాటు చేయనున్నారు. అలాగే రిజర్వాయర్ల వద్ద - మిగతా 2 లో

## రేవంత్‌లా దొంగలు...
# కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు!

- అంబేద్కర్ రాజ్యాంగం రాసినప్పుడు రేవంత్ రెడ్డి లాంటి దొంగలు, లంగలు పదవుల్లోకి వస్తారని ఊహించలేదు
- అందుకే ఐదు సంవత్సరాల పాటు పదవిలో ఉండే విధంగా రాజ్యాంగం రాశారు
- లేకుంటే దేశంలో రేవంత్ లాంటి మోసాగాళ్లను రీకాల్ చేసే వ్యవస్థను దేశంలో కూడా ప్రవేశపెట్టేవారు



అంబేద్కర్ రాజ్యాంగం రాసినప్పుడు రేవంత్ రెడ్డి లాంటి దొంగలు, లంగలు పదవుల్లోకి వస్తారని ఊహించలేదని కేటీఆర్ అన్నారు. అందుకే ఐదు సంవత్సరాల పాటు పదవిలో ఉండే విధంగా రాజ్యాంగం రాశారని.. లేకుంటే దేశంలో రేవంత్ లాంటి మోసాగాళ్లను రీకాల్ చేసే వ్యవస్థను దేశంలో కూడా ప్రవేశపెట్టేవారని అన్నారు.హైదరాబాద్, జులై 16: తెలంగాణ రాజకీయాల్లో ప్రతిపక్ష, అధికార పార్టీల నడుమ సవాళ్ల - మిగతా 2 లో

# టెలీమెట్రీలకు ఆంధ్రప్రదేశ్ అంగీకరించింది

- తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
- రిజర్వాయర్లు, కెనాళ్ల వద్ద టెలిమెట్రీలు ఏర్పాటు చేస్తామని ఏపీ చెప్పిందని వెల్లడి
- యుద్ధ ప్రాతిపదికన ఏర్పాటు చేస్తామని చెప్పిందన్న మంత్రి
- గత ప్రభుత్వం అలసత్వం ప్రదర్శించిందని విమర్శలు



అన్ని రిజర్వాయర్లు, కాలువల వద్ద టెలీమెట్రీలను ఏర్పాటు చేయడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అంగీకరించిందని తెలంగాణ రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం అనంతరం ఆయన మీడియాతో - మిగతా 2 లో

## వచ్చే నెలలో ప్రధాని
# మోదీ చైనా టూర్!

- షాంఘై కో ఆపరేషన్ సదస్సులో పాల్గొంటారన్న అధికారులు
- చైనా ప్రెసిడెంట్ జిన్ పింగ్ తో భేటీ కానున్న మోదీ
- సరిహద్దుల్లో ఘర్షణ తర్వాత తొలిసారి చైనా పర్యటన!
- తియాంజిన్ సిటీలో ఆగస్టు 31 నుంచి సెప్టెంబరు 1 తేదీ వరకు ఎస్ సీవో సమిట్
- సమావేశంలో రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, భారత్ తరపున ప్రధాని మోదీ, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ తదితరులు పాల్గొంటారు



భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వచ్చే నెలలో చైనాలో పర్యటించనున్నట్లు తెలుస్తోంది. చైనాలోని తియాంజిన్ వేదికగా షాంఘై కో ఆపరేషన్ ఆర్గనైజేషన్ సదస్సు (ఎస్ సీవో) జరగనుంది. ఈ సదస్సుకు ప్రధాని మోదీ హాజరుకానున్నారని అధికారవర్గాల సమాచారం. ఇందుకోసం ఆగస్టు లేదా సెప్టెంబర్ లో మోదీ చైనాకు వెళతారని తెలిపాయి. లడఖ్ సరిహద్దుల్లో చైనా - భారత సైనికుల మధ్య ఘర్షణ తర్వాత తొలిసారి - మిగతా 2 లో

## కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యం




రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటేశ్వరులను చేయడమే రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యం

ప్రభుత్వ హాస్టళ్లు , పాఠశాలల్లో విద్యార్థులకు అందించే 60 లక్షల యూనిఫారాలు మహిళా సంఘాలకు కుట్టేందుకు ఇచ్చి రూ.30 కోట్లు చెల్లించాం

స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క

## మంగళగిరిలో మరో
# 2వేల మందికి త్వరలో ఇళ్ల పట్టాలు

- మంగళగిరిలో ఇళ్లులేని పేదలకు టిడ్కోఇళ్లకు ప్రణాళికలు
- మహానాడు రిటైనింగ్ వాల్‌తో పాటు పార్కు నిర్మాణం
- త్వరలోనే సమీకృత అండర్ గ్రౌండ్ ప్రాజెక్టు నిర్మాణ పనులు
- మంగళగిరి నియోజకర్గ అభివృద్ధి పనులపై మంత్రి లోకేశ్ సమీక్ష



మంగళగిరి నియోజకవర్గ పరిధిలో దీర్ఘకాలంగా వివిధ ప్రభుత్వ స్థలాల్లో నివాసం ఉంటున్న మరో 2వేల మందికి ఆగస్టు నెలలో శాశ్వత ఇళ్ల పట్టాలు అందించేందుకు ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ అధికారులను ఆదేశించారు. మంగళగిరి నియోజకవర్గ పరిధిలో చేపడుతున్న అభివృద్ధి పనులపై మంత్రి ఈ రోజు ఉండవల్లి నివాసంలో అధికారులతో సమీక్షించారు.ఈ సమావేశంలో మంత్రి లోకేశ్ మాట్లాడుతూ... గతంలో 3వేల మందికి సుమారు వెయ్యి కోట్ల విలువైన - మిగతా 2 లో

## జమ్ము కశ్మీర్‌కు రాష్ట్రహెూదా పునరుద్ధరించండి




మోదీకి రాహుల్, ఖర్గే లేఖ

పార్లమెంటు వర్షాకాల సమావేశాల్లోనే బిల్లు ప్రవేశపెట్టాలని డిమాండ్?

రాజ్యాంగంలోని ఆరో షెడ్యూల్‌లో లద్దాఖ్‌ను చేర్చే అంశాన్ని బిల్లులో పొందుపర్చాలని కోరారు

జమ్ముకశ్మీర్‌కు రాష్ట్ర హెూదా పునరుద్ధరించాలని ఐదేళ్లుగా ప్రజలు కోరుతున్నారని చెప్పారు

# నిమిష ప్రియను క్షమించం బ్లడ్‌మనీ కాదు.. న్యాయమే కావాలి!

- కేరళ నర్సు నిమిష ప్రియ కేసు రోజుకో మలుపు
- మరణశిక్ష అమలు వాయిదా పడిన మరుసటి రోజే మృతుడి సోదరుడు బాంబు పేల్చాడు
- మేము నిమిషను క్షమించం. మాకు బ్లడ్ మనీ వద్దు. న్యాయమే కావాలని స్పష్టం చేశారు
- శిక్ష అమలు తాత్కాలికంగా నిలిపేసిన అనంతరం మృతుడి సోదరుడు ఫేస్ బుక్‌లో ఇలా పోస్ట్ చేశాడు
- క్షమాపణ అనే మాటే లేదు
- మాకు కావాల్సింది డబ్బు కాదు. న్యాయం' అని స్పష్టం





కేరళ నర్సు నిమిష ప్రియ కేసు రోజుకో మలుపు తిరుగుతోంది. మరణశిక్ష అమలు వాయిదా పడిన మరుసటి రోజే మృతుడి సోదరుడు బాంబు పేల్చాడు. మేము నిమిషను క్షమించం. మాకు బ్లడ్ మనీ వద్దు. న్యాయమే కావాలని స్పష్టం చేశారు.యెమెన్‌లో మరణశిక్ష ఎదుర్కొంటున్న కేరళ నర్సు నిమిష ప్రియ కేసు రోజుకో - మిగతా 2 లో

# సంపాదకీయం

## విలువల రాజకీయానికి రోల్ మోడల్!




అశోక్ గజపతిరాజు గారు ఆధునిక రాజకీయాల్లో విలువలు, ఆదర్శ నాయకత్వానికి ప్రతీక. జూన్ 26, 1951న జన్మించిన అశోక్ గజపతిరాజు గ్వాలియర్, హైదరాబాద్, విశాఖపట్నంలలో చదివారు. విద్యార్థి దశలోనే ప్రజా ఆందోళనల్లో పాల్గొన్నారు. పీవీజీ రాజుగా వాసికెక్కిన పూసపాటి విజయరామ గజపతిరాజు రెండో కుమారుడైన అశోక్ గజపతిరాజు 1978లో మొదటిసారి జనతా పార్టీ నుంచి అసెంబ్లీకి ఎన్నికయ్యారు. తర్వాత 1982లో తెలుగుదేశం పార్టీ ఏర్పాటుతో ఎన్టీఆర్ పిలుపు మేరకు తెలుగుదేశంలో చేరారు. ఆయన ఏడుసార్లు ఎమ్మెల్యేగా, 2014లో ఒకసారి ఎంపీగా గెలిచారు. పదమూడు ఏళ్ల పాటు వాణిజ్య పన్నులు, ఎక్సైజ్, శాసనసభ వ్యవహారాలు, ఆర్థిక, రెవెన్యూ వంటి పదవులు నిర్వహించారు. 2014%-%2018 వరకు కేంద్ర పౌర విమానయానశాఖ మంత్రిగా పనిచేశారు. గోవా గవర్నర్‌గా ఇప్పుడు దక్కిన అరుదైన గౌరవానికి ఆయన అన్నివిధాలా అర్హుడు. నాలుగు దశాబ్దాల సుదీర్ఘ రాజకీయ చరిత్రలో ఎక్కడా చిన్న మచ్చలేని సరైన వ్యక్తికి నేడు సరైన పదవి లభించింది.ఆయన మితభాషి. మృదువైన వ్యక్తిత్వం కలవాడు. ప్రజల కోసం నిరంతరం పని చేసిన ఆదర్శవాది. పదవులకు అతీతంగా ప్రజల అభిమానాన్ని చూరగొన్న గొప్పనాయకుడు. అందరికీ అజాత శత్రువు. నేడు యువతరం, తెలుగుదేశం కార్యకర్తలు ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకుంటే నిజమైన ప్రజాసేవకులుగా ఎదగగలుగుతారు. ఆయనకు ఈ పదవి దక్కడం ఆంధ్రప్రదేశ్ రాజకీయ చరిత్రలో నిజాయితీకి, నిబద్ధతకు ప్రజాసేవకు, మానవతా విలువలకు దక్కిన గౌరవంగా చూడవచ్చు. ఆయన ఆదర్శ వ్యక్తిత్వమే ఆయనకు గవర్నర్ పదవి దక్కేలా చేసింది.విజయనగరం రాజ కుటుంబానికి వారసుడిగా పేరున్న అశోక్ గజపతిరాజు తెలుగుదేశం పార్టీ స్థాపన కాలంలోనే పార్టీలో చేరారు. నాటి నుంచి నేటి దాకా పార్టీ పట్ల విధేయుడిగా నిలిచారు. పార్టీ సిద్ధాంతాలపట్ల అంకితభావంతో, నైతికతను కాపాడే విధంగా జీవితాన్ని కొనసాగించారు. ఎన్టీఆర్ గారికి అశోక్ గజపతిరాజుతో ప్రత్యేక అనుబంధం ఉంది. అశోక్ గజపతిరాజంటే ఎన్టీఆర్‌కు అమితమైన గౌరవం. నేడు అంతే సాన్నిహిత్యం ఆయనకు చంద్రబాబుతోనూ ఉంది. చంద్రబాబు కూడా రాజు గారి మాటకు విలువ ఇస్తారు. అశోక్ గజపతిరాజు రాజ కుటుంబంలో పుట్టినా ఆయనలో రాజరిక ధోరణి ఏ మాత్రం కనిపించదు. వేలాది ఎకరాల భూములతో సహా వేల కోట్ల రూపాయల ఆస్తులు ఉన్నప్పటికీ సాధారణ జీవితమే గడుపుతారు. రాజకీయాన్ని వ్యాపారంగా కాకుండా సేవా మార్గంగా చూసిన నేత. ఎన్టీఆర్‌ను ఆదర్శంగా తీసుకుని తెలుగుదేశం పార్టీ విలువలకు కట్టుబడి, చంద్రబాబు నాయుడుకి అత్యంత విశ్వాస పాత్రుడుగా నిలిచారు. రాజకీయంలో విలువలు, విశ్వసనీయత, పారదర్శకత ఎంత ముఖ్యమో తన జీవితంతో చూపించారు. పాలన అంటే ప్రజల సమస్యలకు పరిష్కారం అని నమ్మారు. తన నియోజకవర్గమైన విజయనగరం అభివృద్ధికి ఎనలేని కృషి చేయడమే కాక, దేశవ్యాప్తంగా విమానయాన రంగాన్ని అభివృద్ధి చేయడంలో కీలక పాత్ర పోషించారు. విజయనగరం జిల్లాలో పేద విద్యార్థులకు ఆర్థిక సాయం, అనాథ ఆశ్రమాలకు భూదానం, రోగులకు ఉచిత వైద్య శిబిరాలు ఇలా ఎన్నో కార్యక్రమాలతో ప్రజలకు మానవతా విలువలతో సేవలందించారు. ప్రభుత్వ, ప్రజా అవసరాలకు అనుగుణంగా పెద్ద ఎత్తున భూములను ఉచితంగా ఇచ్చి ఉదారత చాటుకున్నారు. విదేశాల్లో రాజ కుటుంబానికి ఉన్న భూములు అక్కడ ప్రజలు, స్వచ్ఛంద సంస్థలకు అప్పగించారు. ఆయన అవినీతికి బద్ధ వ్యతిరేకి. పారదర్శకతకు ప్రాధాన్యత ఇస్తారు. పైలట్ అయి విమానాలను నడపాలని రాజు గారి కోరిక. కానీ 2014లో కేంద్ర విమానయానశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టి విమానాలను నడిపించే స్థాయికి ఎదిగారు.గవర్నర్‌గా నియమించేందుకు అశోక్ గజపతిరాజు గారికి మోదీ కార్యాలయం నుంచి ఫోన్ వచ్చింది. కానీ సిగ్నల్స్ లేక ఫోన్ కలవలేదు. మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యానాయుడి కార్యాలయం నుంచి వచ్చిన ఫోన్ కూడా కలవలేదు. చివరకు సింహాచలం అప్పన్న ఆలయంలో గిరి ప్రదక్షిణ చేస్తున్న సమయంలో నాకు ఫోన్ చెయ్యగా నేను వారి సతీమణి నంబరు ఇచ్చాను. ఆ నంబరుకు ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్ షా ఫోన్ చేసి మాట్లాడారు. మిమ్మల్ని గవర్నర్‌గా నియమించాలని నిర్ణయించామని, అందుకు మీరు అంగీకరించాలని కోరగా అశోక్ గజపతిరాజు ఐదు నిమిషాల్లో చెబుతానంటూ ఫోన్ పెట్టేసి, తర్వాత ఈ విషయాన్ని పార్టీ అధినేత చంద్రబాబుకు తెలియజేసిన తర్వాతనే తన అంగీకారాన్ని ప్రధానమంత్రికి తెలియచేశారు. ఆయన ఎంతటి నిబద్ధత గల, ఆదర్శవంతమైన నాయకుడో దీన్ని బట్టి అర్థం చేసుకోవచ్చు. ఆయన పదవుల కోసం ఏనాడూ పరితపించలేదు. 2024లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో నా చేత దగ్గర ఉండి నామినేషన్ వేయించి నా గెలుపునకు విశేష కృషి చేశారు. మండుటెండలోనూ గ్రామాల్లో ప్రచారం చేసి నన్ను గెలిపించడంతో పాటు, విజయనగరం జిల్లాలో తెలుగుదేశం క్లీన్ స్వీప్ చెయ్యడానికి కృషి చేసారు. ఏది ఏమైనా అశోక్ గజపతి రాజును గవర్నర్ పదవి వరించడం అభినందనీయం. గోవా గవర్నర్ పదవి చేపట్టబోతున్న అశోక్ గజపతిరాజు గారికి హృదయ పూర్వక శుభాకాంక్షలు.

## కృష్ణా, గోదావరి జలాలు, బనకచర్లపై కమిటీ



**మొదటిపేజీ తరువాయి –** టెలీమెట్రీల ఏర్పాటుకు కూడా సమావేశంలో ఇరువురు ముఖ్యమంత్రుల మధ్య అంగీకారం కుదిరింది. అవసరమైతే మరోసారి సమావేశం కావాలని కూడా నిర్ణయించారు. వీటితో పాటు శ్రీశైలం మరమ్మతులు, రక్షణ చర్యలపై ఇరువురు సీఎంలు చర్చించారు. జలాశయాన్ని కాపాడుకోవాలని నిర్ణయించారు. అలాగే కృష్ణా బోర్డును అమరావతిలో, గోదావరి బోర్డును హైదరాబాద్‌లో కొనసాగించాలన్న ప్రతిపాదనకు ఆమోదం తెలిపారు.సాగునీటి ప్రాజెక్టులపై దిల్లీలో కీలక సమావేశం - హాజరైన ఇరురాష్ట్రాల ముఖ్యమంత్రులు కేంద్ర జలశక్తి శాఖ ఆధ్వర్యంలో సమావేశం అజెండా : ఏపీ ప్రభుత్వం ప్రతిపాదించిన పోలవరం-బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టుతో పాటు తెలంగాణ ప్రతిపాదించిన 13 అంశాలపై ఈ భేటీలో చర్చించారు. ఇరు రాష్ట్రాల ప్రతిపాదించిన అంశాలను కేంద్ర ప్రభుత్వం సమావేశం అజెండాలో చేర్చింది. ఈ భేటీకి ఏపీ, తెలంగాణ నీటి పారుదల శాఖ మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, నిమ్మల రామానాయుడు, ఇరు రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులు, నీటి పారుదల శాఖ కార్యదర్శులు, పలువురు ఇంజినీర్లు హాజరయ్యారు.అధికారిక నివాసాల్లో సమీక్ష : సమావేశానికి ముందు ఆయా రాష్ట్రాల అధికారులతో ముఖ్యమంత్రులు సమావేశమయ్యారు. సమావేశంలో లేవనెత్తాల్సిన అంశాలు, సాంకేతికంగా ఇవ్వాల్సిన సమాధానాలపై చర్చలు జరిపారు. సీఎంలు దిల్లీలోని తమ తమ అధికారిక నివాసాల్లో సుమారు గంటన్నరపాటు సీఎస్‌లు, నీటిపారుదలశాఖ ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు.

**బనకచర్లపై కమిటీ ఏర్పాటు :** గోదావరి, కృష్ణా జలాల గురించి చర్చించినట్లు ఏపీ మంత్రి నిమ్మల రామానాయుడు వెల్లడించారు. ఇచ్చిపుచ్చుకునే వాతావరణంలో చర్చలు జరిగాయని, రిజర్వాయర్ల నుంచి కాలువల్లోకి వెళ్లేచోట్ల టెలీమెట్రీల ఏర్పాటుకు అంగీకారించినట్లు తెలిపారు.శ్రీశైలం ప్రాజెక్టును కాపాడుకోవాలని ఇద్దరు సీఎంలు నిర్ణయించారు. కృష్ణా బోర్డు అమరావతిలో, గోదావరి బోర్డు హైదరాబాద్‌లో ఉండేలా సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. కృష్ణా, గోదావరి జలాలు, బనకచర్లపై కమిటీ ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నారు

# దిల్లీలో తెలుగు రాష్ట్రాల సీఎంలు భేటీ

**మొదటిపేజీ తరువాయి –** అనుసంధానం సింగిల్ పాయింట్ ఎజెండాగా ఆంధ్రప్రదేశ్.. 13 అంశాలతో తెలంగాణ ఈ సమావేశంలో పాల్గొన్నాయి. ఇరు రాష్ట్రాలు తమ తమ వాదనలను కేంద్రం ముందు ఉంచాయి. ఈ సమావేశంలో ముఖ్యమంత్రులతో పాటు ఇరు రాష్ట్రాల జలవనరుల శాఖ మంత్రులు నిమ్మల రామానాయుడు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఇరు రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులు, జలవనరుల శాఖ కార్యదర్శులు, ఇంజినీర్లు హాజరయ్యారు.

**ఏపీ ప్రభుత్వ ఎజెండా**

1. గోదావరి - బనకచర్ల లింకు ప్రాజెక్టుపై చర్చ

**తెలంగాణ ప్రభుత్వ ఎజెండాలోని 13 అంశాలు**

1. పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల పథకం, డిండి ఎత్తిపోతల పథకానికి అనుమతులు ఇవ్వాలి
2. శ్రీశైలం నుంచి వేరే బేసిన్‌కు నీటి తరలింపు పనులను వెంటనే ఆపేయాలి.
3. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణ ప్రారంభించిన ప్రాజెక్టులకు సహకరించేలా కృష్ణా ట్రిబ్యునల్‌లో మద్దతుగా వాదించేలా ఏపీని ఒప్పించాలి.
4. కృష్ణానది జలాలను వేరే బేసిన్‌కు తరలించకుండా కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు చర్యలు తీసుకునేలా ఆదేశించాలి. కృష్ణా జలాలను అక్రమంగా తరలింపును అడ్డుకునేందుకు టెలిమెట్రీలను ఏర్పాటు చేసేందుకు ఆంధ్రప్రదే ప్రభుత్వం ఒప్పుకోవాలి.
5. తుంగభద్ర బోర్డు నీటి తరలింపుపై చర్చించాలి.
6. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పథకంపై ఎన్జీటీ ఉత్తర్వులను అమలు చేసే విధంగా కేంద్ర జలశక్తి శాఖ చర్యలు తీసుకోవాలి. ఈ మేరకు పునరుద్ధరణ జరపాలి. ఈ పథకంపై చట్టపరంగానే ముందుకు వెళ్లాలి.
7. శ్రీశైలం కుడి కాలువ ద్వారా ఎక్కువ నీటి తరలింపును నియంత్రించాలి.
8. శ్రీశైలం ప్రాజెక్టులో కొత్త ప్రాజెక్టులు హంద్రీనీవా,వెలిగొండ,గురు రాఘవేంద్ర నిర్మాణాలను నియంత్రించాలి.
9. శ్రీశైలం డ్యామ్ భద్రతకు తగిన చర్యలు తీసుకోవాలి.
10. అక్రమంగా శ్రీశైలం నుంచి నీటి తరలింపు ద్వారా విద్యుత్ ఉత్పత్తికి తీవ్ర విఘాతం కలుగుతుంది. దీనిని అడ్డుకోవాలి
11. పోలవరం ప్రాజెక్టు తరహాలోనే ఇచ్చంపల్లి ప్రాజెక్టు నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించాలి. ఇచ్చంపల్లి నుంచి కావేరికి గోదావరి జలాల తరలింపునకు తాము సిద్ధం. అందులో 200 టీఎంసీల నీటిని వాడుకునేందుకు అనుమతులు ఇవ్వాలి.
12. సమ్మక్క సాగర్ ప్రాజెక్టుకు అనుమతులు ఇవ్వాలి.
13. ప్రాణహిత-చేవెళ్ల సుజల స్రవంతి ప్రాజెక్టుకు ఏఐబిపి కింద నిధులు మంజూరు చేయాలి. మహారాష్ట్ర ప్రభుత్వంతో కేంద్ర ప్రభుత్వమే చర్చలు జరిపి తుమ్మిడి హట్టి వద్ద బ్యారేజ్ నిర్మాణానికి సహకరించాలి.

**మరోవైపు..**

ఈ సమావేశంలో బనకచర్ల ఎజెండాగా చేర్చడంపై తెలంగాణ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ ఇప్పటికే కేంద్రానికి లేఖ రాసిన సంగతి తెలిసిందే. గోదావరి - బనకచర్ల లింకు ప్రాజెక్టుపై చర్చను వాయిదా వేయాలని ఆ లేఖలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదించింది. రాష్ట్రంలో కరువు ప్రాంతాలకు నీటిని తరలించేందుకు కీలకమైన పోలవరం - బనకచర్ల లింకు ప్రాజెక్టును పూర్తి చేసేందుకు ఇప్పటికే ప్రణాళికలను ఏపీ ప్రభుత్వం సిద్ధం చేసింది. పోలవరం నుంచి కర్నూలు జిల్లా బనకచర్ల రెగ్యులేటర్ వరకు 200 టీఎంసీల వరద నీటిని తరలించేలా ఈ లింకు ప్రాజెక్టును ఏపీ ప్రభుత్వం ప్రతిపాదించిన విషయం విదితమే.

# నిమిష ప్రియను క్షమించం బ్లడ్‌మనీ కాదు.. న్యాయమే కావాలి!

**మొదటిపేజీ తరువాయి –** మలుపు తిరుగుతోంది. బుధవారం అమలు కావాల్సిన ఉరిశిక్ష తాత్కాలికంగా వాయిదా పడటంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు. బాధిత కుటుంబాన్ని బ్లడ్ మనీకి ఒప్పించేందుకు సమయం చిక్కిందని అంతా భావించారు. కానీ, అంతలోనే మృతుడి సోదరుడు అబ్దుల్ ఫత్తా మెహదీ బాంబు పేల్చాడు. నేరానికి క్షమాపణ అంటూ ఉండదని.. చేసిన తప్పుకు నిమిషకు శిక్ష పడాల్సిందేనని ఫేస్ బుక్ వేదికగా పోస్ట్ చేశారు.బుధవారం శిక్ష అమలు తాత్కాలికంగా నిలిపేసిన అనంతరం మృతుడి సోదరుడు ఫేస్ బుక్‌లో ఇలా పోస్ట్ చేశాడు. 'ఈ వాయిదాను మేం ఊహించలేదు. మా కుటుంబం రాజీ కుదిర్చేందుకు చేసిన ప్రతిపాదనలు అన్నింటినీ తిరస్కరించింది. ఈ ప్రయత్నాలు మాకు కొత్తేమీ కావు. ఎన్ని విధాలా ఒత్తిడి చేసినా మేం మా అభిప్రాయాన్ని మార్చుకోం. బ్లడ్ మనీకి అంగీకరించే ప్రసక్తే లేదు. నా సోదరుడిని హత్య చేసిన ఆమెకు ఉరిశిక్ష పడితీరాల్సిందే. క్షమాపణ అనే మాటే లేదు. మాకు కావాల్సింది డబ్బు కాదు. న్యాయం' అని స్పష్టం చేశారు. భారతీయ మీడియా దోషిగా నిరూపితమైన నిమిషను బాధితురాలిగా చిత్రీకరిస్తోందని మండిపడ్డారు.యెమెన్ ప్రభుత్వం నిమిష ప్రియ మరణశిక్షను తాత్కాలికంగా వాయిదా వేయడంపై మృతుడు తలాల్ అదిబ్ మెహది కుటుంబం తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తోంది. డబ్బుతో పోయిన ప్రాణానికి వెలకట్టలేరని.. మాకు న్యాయం కావాలని పట్టుబడుతోంది.యెమెన్ చట్టం ప్రకారం, మరణించిన వ్యక్తి కుటుంబం నిందితులను క్షమించి పరిహారానికి అంగీకరిస్తే శిక్షను రద్దు చేయవచ్చు. అందుకే ఈ విషయమై చాలా కాలం నుంచి భారత ప్రభుత్వం యెమెన్ స్థానిక జైలు అధికారులు, ప్రాసిక్యూటర్‌తో నిరంతర చర్చలు జరుపుతోంది. మరో పక్క మత గురువు కాంతాపురం ఏపీ అబూబకర్ ముస్లియార్ మృతుడి కుటుంబంతో క్షమాధనానికి ఒప్పుకునేందుకు తీవ్ర చర్చలు జరిపారు. నిమిష కుటుంబం బాధిత కుటుంబానికి ఒక మిలియన్ డాలర్ల (దాదాపు రూ.8.6కోట్ల) క్షమాధనం ఇచ్చేందుకు సిద్ధమైన సంగతి తెలిసిందే.

# వచ్చే నెలలో ప్రధాని మోదీ చైనా టూర్!

**మొదటిపేజీ తరువాయి –** ప్రధాని మోదీ చైనాలో పర్యటించనున్నారని జాతీయ మీడియాలో కథనాలు వస్తున్నాయి.తియాంజిన్ సిటీలో ఆగస్టు 31 నుంచి సెప్టెంబరు 1 తేదీ వరకు ఎస్ సీవో సమిట్ జరగనుంది. ఈ సమావేశంలో రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, భారత్ తరఫున ప్రధాని మోదీ, చైనా అధ్యక్షుడు జిన్ పింగ్ తదితరులు పాల్గొంటారు. ఈ సదస్సు సందర్భంగా జిన్ పింగ్ తో ప్రధాని మోదీ చర్చలు జరపనున్నట్లు సమాచారం. ఇందులో పలు ద్వైపాక్షిక అంశాలతో పాటు సరిహద్దు సమస్యలపైనా చర్చ జరగనుందని తెలుస్తోంది.తొలిసారిగా 2015లో ప్రధాని హోదాలో మోదీ తొలిసారి బీజింగ్ లో పర్యటించారు. ఆ తర్వాత కాలంలో ఇప్పటి వరకు మోదీ మొత్తం ఐదుసార్లు చైనాకు వెళ్లారు. 2020లో గల్వాన్ లోయలో ఇరుదేశాల సైనికుల మధ్య ఘర్షణ నెలకొంది. ఇరువైపులా సైనికులు చనిపోయారు. దీంతో రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలు పెరిగాయి. అప్పటి నుంచి ప్రధాని మోదీ చైనాలో పర్యటించలేదు. తాజాగా భారత్ చైనాల మధ్య సంబంధాలను పునరుద్ధరించేందుకు చర్చలు జరుగుతున్నాయి. రెండు రోజుల క్రితం భారత విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్ బీజింగ్ కు వెళ్లారు. చైనా అధ్యక్షుడు జిన్ పింగ్ తో భేటీ అయ్యారు. రెండు దేశాల మధ్య చోటుచేసుకున్న ఇటీవలి పరిణామాల గురించి చర్చించారు.

# మంగళగిరిలో మరో 2వేలమందికి త్వరలో ఇళ్ల పట్టాలు

**మొదటిపేజీ తరువాయి –**
అధికారులతో సమీక్షించారు.ఈ సమావేశంలో మంత్రి లోకేశ్ మాట్లాడుతూ... గతంలో 3వేల మందికి సుమారు వెయ్యి కోట్ల విలువైన ఇళ్ల పట్టాలు అందజేశామని, ఆగస్టులో మరో 2వేల పట్టాలు ఇవ్వడానికి చర్యలు తీసుకోవాలన్నారు. మంగళగిరి నియోజకవర్గ పరిధిలో ఇళ్లు లేని పేదల కోసం కొత్తగా టిడ్కో గృహ సముదాయాల స్థలసేకరణకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. మంగళగిరిలోని ప్రస్తుత టిడ్కో సముదాయం వద్ద పార్కు అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని సూచించారు.ఎంటీఎంసీ పరిధిలో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టనున్న సమీకృత అండర్ గ్రౌండ్ డ్రైనేజి, వాటర్, గ్యాస్, పవర్ ప్రాజెక్టును సాధ్యమైనంత త్వరగా ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలన్నారు. మంగళగిరి నియోజకవర్గ పరిధిలో సీఎస్ఆర్, ప్రభుత్వ నిధులతో నిర్మించ తలపెట్టిన 31 కమ్యూనిటీ హాళ్లు, 26 పార్కులు, శ్మశానాల నిర్మాణాలను త్వరితగతిన పూర్తిచేసేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

**ఎడ్వంచర్ పార్కుగా ఎకో పార్కు అభివృద్ధి :**
వరద నివారణకు మహానాడు కాలనీ రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులతో పాటే సమాంతరంగా సుందరమైన పార్కును కూడా అభివృద్ధి చేయాలని సూచించారు. మంగళగిరి శివాలయం పక్కన అధునాతన సౌకర్యాలతో నిర్మించిన మోడల్ లైబ్రరీ పనులు తుదిదశకు చేరుకున్నట్లు అధికారులు తెలిపారు. రాష్ట్రంలోనే ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన నిడమర్రు మోడల్ పునర్నిర్మాణ పనులను సెప్టెంబర్ లోగా పూర్తిచేయాలని మంత్రి ఆదేశించారు. మంగళగిరి లక్ష్మీనరసింహస్వామి దేవాలయ బృహత్ ప్రణాళిక వేగవంతంగా పూర్తిచేసి త్వరలో పనులు ప్రారంభించాలని సూచించారు. మంగళగిరిలో స్మార్ట్ స్ట్రీట్ బజార్, నిడమర్రు రోడ్డులో 350 షాపులతో అధునాతన కూరగాయలు, పూలు, పండ్ల మార్కెట్, పోలకంపాడు వద్ద రూ.2కోట్లతో చేపల మార్కెట్ నిర్మాణ పనులను త్వరగా ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. విజయవాడ, గుంటూరు ప్రాంతాల నుంచి కూడా సందర్శకులు వస్తున్నందున మంగళగిరి ఎకో పార్కును ఎడ్వంచర్ పార్కుగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. మంగళగిరి నియోజకవర్గ పరిధిలో గుంతలు లేని రోడ్ల అభివృద్ధి, ట్రాఫిక్ మేనేజ్ మెంట్ సిస్టమ్, నూరు శాతం వీధిలైట్లపై దృష్టిసారించాలని అధికారులకు సూచించారు.మంగళగిరిలో జెమ్స్ అండ్ జ్యువెలరీ పార్కు, నియోజకవర్గ పరిధిలో చెరువుల అభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలపై మంత్రి లోకేశ్ చర్చించారు. ఈ సమావేశంలో మంగళగిరి-తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ హలీమ్ బాషా, ఎండోమెంట్స్ కమిషనర్ రామచంద్ర మోహన్, ఎంటీఎంసీ ఎస్ఈ శ్రీనివాసరావు, డిప్యూటీ సిటీ ప్లానర్ అశోక్, డిప్యూటీ కమిషనర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## జమ్ము కశ్మీర్‌కు రాష్ట్రహోదా పునరుద్ధరించండి

**మొదటిపేజీ తరువాయి –** జమ్ము కశ్మీర్‌కు పూర్తి స్థాయి రాష్ట్ర హోదా పునరుద్ధరించాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. పార్లమెంటు వర్షాకాల సమావేశాల్లోనే బిల్లు ప్రవేశపెట్టాలని ప్రధాని నరేంద్ర మోదీకి రాజ్యసభలో ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ సంయుక్తంగా ఓ లేఖ రాశారు. అలాగే రాజ్యాంగంలోని ఆరో షెడ్యూల్‌లో లద్దాఖ్‌ను చేర్చే అంశాన్ని బిల్లులో పొందుపర్చాలని కోరారు. జమ్ముకశ్మీర్‌కు రాష్ట్ర హోదా పునరుద్ధరించాలని ఐదేళ్లుగా ప్రజలు కోరుతున్నారని చెప్పారు. వారి కోరిక చట్టబద్ధమైనదే కాకుండా రాజ్యాంగ, ప్రజాస్వామ్య హక్కు అని ప్రధానికి రాసిన లేఖలో ఖర్గే, రాహుల్ పేర్కొన్నారు.గతంలో కేంద్ర పాలిత ప్రాంతాలకు రాష్ట్ర హోదా కల్పించిన ఉదంతాలు ఉన్నాయే తప్ప స్వాతంత్ర్యం వచ్చాక ఓ రాష్ట్రాన్ని కేంద్ర పాలిత ప్రాంతంగా మార్చలేదన్నారు. జమ్ము కశ్మీర్‌కు రాష్ట్ర హోదా పునరుద్ధరణకు కట్టుబడి ఉన్నట్లు అనేకమార్లు చెప్పిన ప్రభుత్వం, 370 అధికరణపై జరిగిన విచారణ సందర్భంగా సుప్రీం కోర్టుకు ఇదే విషయం చెప్పినట్లు ఖర్గే, రాహుల్ గుర్తుచేశారు. అందువల్ల పార్లమెంటు వర్షాకాల సమావేశాల్లోనే జమ్ము కశ్మీర్‌కు రాష్ట్ర హోదా పునరుద్ధరించే బిల్లు తేవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు వారు చెప్పారు. జులై 21న ప్రారంభమయ్యే పార్లమెంట్ సమావేశాల్లో జమ్ముకశ్మీర్? రాష్ట్రా హోదా పునరుద్ధరణ అంశంతో పాటు పహల్గాం ఉగ్రదాడి, బిహార్? ఎన్నికల ఓటర్ జాబితా సవరణ అంశాలను లెవనెత్తాలని కాంగ్రెస్? నిర్ణయం తీసుకుంది. ఈ క్రమంలోనే కేంద్రానికి లేఖ రాసింది.

**అసోం సీఎం హిమంత బిశ్వ శర్మపై ఫైర్?**

మరోవైపు బుధవారం అసోంలో చేపట్టిన ర్యాలీలోనూ కాంగ్రెస్? అగ్రనేతలు రాహుల్ గాంధీ, మల్లిఖార్జున ఖర్గే పాల్గొన్నారు. అసోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ తనను తాను రాజులా భావిస్తున్నారని రాహుల్? విమర్శించారు. ఆయన చేసిన అవినీతికి జైలుపాలు అవుతారని జోస్యం చెప్పారు."మీడియా వాళ్లని మిత్రులుగా పిలుస్తుంటాను. కానీ వాళ్లు మన నిజమైన మిత్రులు కాదు. ఎందుకంటే వారు ఈ మధ్య కాలంలో నిజాలను చూపించడం లేదు. అంబానీ, అదానీ, మీ సీఎం ఏం చెపితే అదే చూపిస్తున్నారు. 24 గంటలూ ప్రధాని మోదీ, అమిత్ షా ముఖాలనే చూపిస్తారు. యువతకు ఉపాధి లేదు. పెట్రోల్, డీజిల్? ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. దేశంలో ద్రవ్యోల్బణం, ప్రైవేటీకరణ సాగుతోంది. ఇదే కాంగ్రెస్- బీజేపీ మధ్య ఉన్న తేడా. మేం పేదలు, కార్మికులు, రైతులు, చిరుద్యోగుల కోసం పోరాడుతాం. వారు మాత్రం ధనికుల కోసం మాత్రమే ఆలోచిస్తారు."

**ఎరాహుల్ గాంధీ, లోక్?సభలో ప్రతిపక్ష నేత**

కాంగ్రెస్? నుంచి పారిపోయిన వ్యక్తి ఇప్పుడు అసోంకు సీఎంగా ఉన్నారని హిమంత బిశ్వ శర్మను ఉద్దేశించి అన్నారు. ఆయన ప్రతి ఒక్కరిని బయపెట్టి దోచుకుంటున్నారని ఆరోపించారు. ఒకవేళ అసోంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రాష్ట్రంలో అవినీతిని పారదోలుతామని చెప్పారు. అందరూ కలిసి అప్రమత్తంగా ఉంటూ ఐక్యంగా పోరాడాలని సూచించారు. కాంగ్రెస్?కు అసోం కంచుకోట లాంటిందని గుర్తుచేశారు. 1940 నుంచి రాష్ట్రంలో ప్రభుత్వ ఏర్పాటు కోసం బీజేపీ చూస్తోందని, కానీ, కాంగ్రెస్ నుంచి? సభ్యుడిని ఇచ్చేవరకు అది సాధ్యపడలేదని తెలిపారు.

## రేవంత్‌లా దొంగలు... కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు!

**మొదటిపేజీ తరువాయి –** వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. తెలంగాణ భవన్‌లో జరిగిన దళిత బంధు సాధనసమితి సమావేశంలో రేవంత్ పై సంచలన వ్యాఖ్యలు చేశారు. రేవంత్‌కు దమ్ముంటే.. కూలిందంటున్న మేడిగడ్డ బ్యారేజి మీదనే చర్చ పెడదాం అని.. చర్చకు.. రా అని సవాలు విసిరి చర్చకు వెళితే రేవంత్ రెడ్డి పారిపోయిండని చురకలు అంటించారు. చర్చకు వస్తవా అని పిలిచి పారిపోయిన పిరికి సన్నాసి రేవంత్ రెడ్డి అని సెటైర్లు వేశారు.

**తెలివిలేక కాళేశ్వరాన్ని కూలేశ్వరం :** మరొకసారి నాగార్జున సాగర్ కట్టపైన చర్చకు వస్తావా అని సవాల్ విసిరిండని.. రేవంత్ రెడ్డికి తెలివిలేక కాళేశ్వరాన్ని కులేశ్వరం అంటున్నారని ఫైరయ్యారు. నాగార్జునసాగర్ కట్టమీద కాదు.. కానీ మేడిగడ్డ బ్యారేజ్ మీద చర్చకు రావాలని సవాలు విసిరారు. తుంగతుర్తి సూర్యాపేట నియోజకవర్గం చివరి మడి వరకు నిలిచిన నాయకుడు కేసీఆర్ అన్న సంగతి రేవంత్‌కు తెలుసునని కేటీఆర్ అన్నారు. ముఖ్యమంత్రి దిగజారుడు మాటలు మాట్లాడుతున్నారని కేటీఆర్ ఫైరయ్యారు. ఇచ్చిన హామీలు అమలు చేయమంటే.. 'ఏం చేస్తారో చేసుకోండి నన్ను కోసుకు తింటారా' అంటూ సీఎం రంకెలు వేస్తున్నారని కేటీఆర్ ఎద్దేవా చేశారు. ఏం పీక్కుంటారో పీక్కోండని సీఎం పదేపదే అంటున్నారని.. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు ఏం పీక్కుంటారో చూపిస్తారని కేటీఆర్ చురకలంటించారు.

**మాకు ఇష్టం లేదు :** డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యా ంగం రాసినప్పుడు రేవంత్ రెడ్డి లాంటి దొంగలు, లంగలు పదవు ల్లోకి వస్తారని ఊహించలేదని ఘాటు వ్యాఖ్యలు చేశారు. అందుకే ఐదు సంవత్సరాల పాటు పదవిలో ఉండే విధంగా రాజ్యాంగం రాశారని అన్నారు. లేకుంటే దేశంలో రేవంత్ లాంటి మోసాగాళ్లను రీకాల్ చేసే వ్యవస్థను కూడా ప్రవేశపెట్టేవారని అన్నారు. కానీ రేవంత్ రెడ్డికి ఆయన భాషలో చెప్తేనే అర్థమవుతుందని మాట్లాడాల్సి వస్తుందని.. కుక్క కాటుకు చెప్పు దెబ్బ అన్నట్లు మేము కూడా తిట్లు వాడక తప్పడం లేదని వ్యాఖ్యలు చేశారు.

## టెలీమెట్రీలకు ఆంధ్రప్రదేశ్ అంగీకరించింది



**మొదటిపేజీ తరువాయి –** మాట్లాడుతూ, యుద్ధ ప్రాతిపదికన టెలీమెట్రీలను ఏర్పాటు చేస్తామని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తెలిపిందని ఆయన అన్నారు.కృష్ణా నదీ జలాల వినియోగం లెక్కలపై అనుమానాలు ఉన్నాయని ఆయన అన్నారు. టెలీమెట్రీలను ఏర్పాటు చేయాలని కేంద్రాన్ని కోరామని, కేంద్రం నిధులు ఇవ్వకపోయినా రాష్ట్ర ప్రభుత్వమే నిధులు కేటాయిస్తుందని ఆయన తెలిపారు. టెలీమెట్రీల ఏర్పాటుపై గత ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిందని ఆయన ఆరోపించారు. ఈ సమావేశంలో టెలీమెట్రీలను ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నామని ఆయన పేర్కొన్నారు.

## కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యం

**మొదటిపేజీ తరువాయి –** రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటేశ్వరులను చేయడమే రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యమని స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క తెలిపారు. బహిరంగ సభలో మంత్రి సీతక్క మాట్లాడుతూ మహిళలకు ఇచ్చిన హామీలు మాటల్లో కాకుండా చేతల్లో చేసి చూపిస్తున్నామన్నారు. ప్రభుత్వ హాస్టళ్లు , పాఠశాలల్లో విద్యార్థులకు అందించే 60 లక్షల యూనిఫారాలు మహిళా సంఘాలకు కుట్టేందుకు ఇచ్చి రూ.30 కోట్లు చెల్లించామని పేర్కొన్నారు. మహిళా క్యాంటీన్లు, ధాన్యం కొనుగోలు కేంద్రాలు, సోలార్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు, మహిళా సంఘాలకు కేటాయించిన బస్సులను ఆర్టీసీకి అద్దె ఇవ్వడం, వడ్డీ లేని రుణాలు వంటి అనేక మహిళా సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని చెప్పారు.మహిళలను పారిశ్రామికవేత్తలుగా ఎదిగేలా రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక తోడ్పాటు అందిస్తుందని, మహిళల ఆర్థిక అభివృద్ధితో దేశాభివృద్ధి సాధ్యమన్నారు. ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఐటీ మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడారు. అనంతరం జిల్లాలోని మహిళా సంఘాలకు కేటాయించిన 9 బస్సులను ప్రారంభించారు. జిల్లాలోని మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజి రుణాలు, వడ్డీ బకాయిలు చెల్లించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, పెద్దపల్లి రామగుండం ఎమ్మెల్యేలు చింతకుంట విజయరమణ రావు, మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ ప్రకృతి వ్యవసాయ పథకం....

## - రైతులకు శిక్షణ కార్యక్రమం



**వేములవాడ,జూలై 16 (తెలంగాణ సేన) :** రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలంలో జాతీయ ప్రకృతి వ్యవసాయ పథకంపైన విలసాగర్ క్లస్టర్ లోని 125 మంది రైతులను గుర్తించి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యంగా ప్రకృతి వ్యవసాయ పద్ధతుల ద్వారా వివిధ పంటల్లో దిగుబడులు సాధిస్తూ, విషరహితమైనటువంటి రసాయన రహిత పద్ధతుల ద్వారా పంటల దిగుబడి పొందేందుకు ఈ శిక్షణ ఉపయోగపడుతుంది.ముఖ్యంగా ప్రకృతి వ్యవసాయ చేసే రైతులకు, ప్రకృతి వ్యవసాయంపై పనిచేస్తున్న అయే స్వచ్ఛంద సంస్థ స్థాపకులు శ్రీకాంత్ రైతులకు శిక్షణ ఇచ్చారు.ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ.. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో,రసాయన క్రిమిసంహారక మందులు వాడకుండా పంటలను పండించడం వల్ల పెట్టుబడి తగ్గించుకుని, నాణ్యమైన దిగుబడి సాధించి, మన ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి. దీని కొరకు ఒక దేశీ ఆవు ఉంటే చాలునని, జీవామృతం, భీజమృతం మొదలగునవి తయారు చేసుకొని, రసాయన ఎరువులు వాడకుండా పంటలు పండించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిని ప్రణీత, ఏ.ఈ.ఓ రజిత, రైతులు పాల్గొన్నారు.

# వేములవాడలో ఘనంగా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాల్గవ మహాసభ



**వేములవాడ,జూలై 16 (తెలంగాణ సేన) :** సిఐటియు అనుబంధంగా ఉన్న తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ వేములవాడ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నాల్గవ మహాసభ బుధవారం నాడు స్థానిక మహాదేవ ఫంక్షన్ హాల్, మల్లారం రోడ్డులో ఘనంగా జరిపారు. ఈ మహాసభలో గత రెండు సంవత్సరాల కార్యకలాపాలపై సమీక్ష నిర్వహించడంతో పాటు, రాబోయే రెండు సంవత్సరాల కోసం కార్యాచరణ ప్రణాళికలు రూపొందించుకున్నారు.కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జనగామ రాజమల్లు, రాష్ట్ర ఉపాధ్యక్షులు, రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రధాన కార్యదర్శి గుర్రం అశోక్, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎల్లారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులు ఐక్యతతో ముందుకు సాగి, తమ హక్కుల కోసం పోరాటం చేయాలని, యూనియన్ రాష్ట్ర పిలుపు మేరకు అందరూ భాగస్వాములై ఉద్యమాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.అనంతరం వేములవాడ పట్టణ నూతన కమిటీని ఎన్నుకున్నారు. కమిటీ లో గౌరవ అధ్యక్షులుగా గుర్రం అశోక్, అధ్యక్షులుగా సరిపల్లి నరేష్, ఉపాధ్యక్షులుగా గుడిసె మల్లేశం, వావిలాల రాధ, చింతలపాలెం లింగయ్య ఎంపికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా దుబ్బలచ్చయ్య, సహాయ కార్యదర్శులుగా సావనపల్లి శీను, వావిలాల లక్ష్మి, పుప్పాల మమత, తోట శంకరరావు, కుమ్మరి రాము, చింతల్టానం శీను తదితర 10 మంది కార్యవర్గ సభ్యులు బాధ్యతలు చేపట్టారు. ఈ మహాసభలో పెద్ద సంఖ్యలో మున్సిపల్ ఉద్యోగులు,కార్మికులు పాల్గొన్నారు.

# వీధి దీపాలు లేక చీకట్లో సరస్వతి గ్రామం



**ముధోల్: 16జూలై(తెలంగాణ సేన న్యూస్) :** ముద్గల్ గ్రామపంచాయతీ కా ర్యదర్శి ఆనందరావు ఇష్టరీతీ లో పంచాయతీ కార్యాలయా నికి సమయం పాటించక గ్రా మంలో వీధి దీపాలు సమస్య పరిష్కరించక చీకట్లో ముద్గల్ అనుబంధ గ్రామమైన సరస్వతి నగర్ దర్శనమిస్తుం ది. గ్రామ స్తులు తెలిపిన వివరాల ప్రకా రం గత 20 రోజుల నుండి ఆ యా ప్రధాన కూడల వద్ద వీధి దీపాలు చెడిపోయినప్పటికీ పంచాయతీ కార్యదర్శి పట్టిన ట్లుగా వ్యవహరిస్తున్నారని తె లిపారు. వీధి దీపాలు అమ ర్చాలని పలుమార్లు విన్నవిం చిన పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాత్రి వేళల్లో ప్రమాదాలు జరిగి తే బాధ్యులు ఎవరని గ్రామస్తు లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నా రు. ఏది ఏమైనప్పటికీ వీధి దీ పాలు అమర్చడంలో కార్యద ర్శి పనితీరుకు నిదర్శనంగా కనిపి స్తుందని పలువురు అనుకుంటున్నారు. ఇప్పటి కైనా వీధి దీపాలు ఏర్పాటు చే యాలని గ్రామస్తులు కోరుతున్నారు.ద

# ధర్మారెడ్డి కాల్వ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

## సంబంధిత అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి



**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్, జూలై 16. :** ధర్మారెడ్డి కాలువ పనులను త్వరితగతిన పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించాలని సంబంధిత అధికారులను ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆదేశించారు. బుధవారం వలిగొండ మండలం గోకారం చెరువు వద్ద ధర్మారెడ్డి కాల్వ పనులను అధికారులు రైతులతో కలిసి పరిశీలించారు. నీటిపారుదల శాఖ జిల్లా అధికారులు రెవెన్యూ విద్యుత్ అధికారులతో పాటు కాంట్రాక్టర్, రైతులు స్థానిక నాయకులు ఎమ్మెల్యే వెంట పరిశీలించారు. ఆయా సందర్భాలలో ప్రజల విన్నపాల మేరకు కావలసిన ఏర్పాట్లను అధికారులను ఆదేశిస్తూ పలు సూచనలు చేశారు. కాలువ వెడల్పుతో రెండు మీటర్ల నుంచి ఆరు మీటర్ల వెడల్పుతో 50 క్యూసెక్కుల నుంచి 350 క్యూసెక్కుల నీటి ప్రవాహం ఉంటుందని, సుమారు 50 కిలోమీటర్ల దూరం నార్కట్ పల్లి వరకు నీటి ప్రవాహం ఉంటుందని వివరించారు. రూ.500 కోట్ల నిధులు ఖర్చు చేస్తూ పనులు చేపడుతున్నామని ఆ క్రమంలో గోకారం దగ్గర తుమ్ ఏర్పాటు చేయాలని తెలిపారు ముఖ్యంగా గ్రామస్తులు పక్కా నుంచి పిల్ల కాలువ ద్వారా ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని దాన్ని పునరుద్ధరించాలి అని కోరారు.

# ఘనంగా కాంగ్రెస్ యువ నాయకులు సమీర్ జన్మదిన వేడుకలు




**తెలంగాణ సేన:** సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ తాజా మాజీ కౌన్సిలర్ సహనాజ్ సమీర్ సేవలు అభినందనీయం అని మర్కుక్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కనకయ్య గౌడ్ అన్నారు బుదవారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు సమీర్ జన్మదిన వేడుకలు అభిమానుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు తిరుమల రెడ్డి, తండా కనకయ్య గౌడ్, కన్న యాదవ్, కప్ప భాస్కర్ మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు సమీర్ జన్మదినం సందర్భంగా వారిని శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలపడం జరిగిందని రాబోయే రోజుల్లో ఉన్నత పదవులు స్వీకరించాలని కోరుకోవడం జరిగిందని అన్నారు.

# సామాజిక ఉద్యమ ధీరుడు జర్నలిజం మాజీ ప్రొఫెసర్ ప్రభంజన్ యాదవ్ కన్నుమూత

## ప్రముఖుల ఘన నివాళి

## జనగామ వైద్య కళాశాలకు ప్రభంజన్ పార్థీవ దేహం



**జనగామ, తెలంగాణ సేన న్యూస్:** సామాజిక ఉద్యమ నాయకుడు, అట్టడుగు వర్గం నుండి ఇండియన్ ఇన్ఫర్మేషన్ సర్వీసు సాధించి కేంద్ర ప్రభుత్వ ఉద్యోగం చేసి తెలంగాణ కోసం ఉద్యోగాన్ని వదిలి తెలంగాణ కోసం అలుపెరుగని పోరాటం చేసిన ప్రొఫెసర్ ప్రభంజన్ యాదవ్ సామాజిక తెలంగాణ సాధన కోసం తుది శ్వాస వరకు పోరాటం చేసి బుధవారం తెల్లవారుజామున కన్నుమూశారు.

జనగామ జిల్లా పాలకుర్తి మండలం గూడూరు గ్రామంలో ఒక సామాన్య గొర్రెల కాపరి యాదవ కుటుంబంలో యాదనాల కొమరమ్మ సోమయ్య దంపతులకు ప్రథమ సంతానంగా జన్మించిన డాక్టర్ యాదనాల ప్రభంజన్ యాదవ్ మొట్టమొదటి సారిగా గ్రామం నుండి ఇండియన్ ఇన్ఫర్మేషన్ సర్వీస్ సాధించి ఆల్ ఇండియా రేడియో నందు విధులు నిర్వహించి, న్యూ డిల్లీ జాతీయ ప్లానింగ్ కమిషన్ నందు పిఆర్ఓ గా విధులు నిర్వహించి, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం రాజీనామా చేసారు. విద్యార్థి దశ నుండే ప్రగతిశీల వామపక్ష ఉద్యమాల కీలకపాత్ర పోషిస్తూ డోలు దెబ్బ, యాదవ ఇంటలెక్షన్ ఫోరం, సామాజిక తెలంగాణ జాక్ ఏర్పాటు చేసి నిరణతరం ప్రజలను చైతన్యం చేయడమే కాకుండా దొడ్డి కొమురయ్య చిత్రాన్ని మొట్టమొదటగా చేయించిన వ్యక్తి, సత్యశోధక సామాజిక విద్యాపీఠం స్థాపించి ఎంతోమంది విద్యార్థులకు విద్యను అందించారు. గద్దర్ తో పాటు జననాట్యమండలిపై తన ఎంఫిల్ థీసిస్ ప్రజెంట్ చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ స్టేట్ బిఎస్పి పార్టీ జనరల్ సెక్రటరీగా కార్యక్రమాలు నిర్వహిస్తూ అనేక ఉద్యమ సంఘాలతో కలిసి పని చేశారు. ఆ తర్వాత తెలంగాణ యూనివర్సిటీలో జర్నలిజం విభాగంలో ప్రొఫెసర్ గా తన సేవలను కొనసాగించి పదవీ విరమణ పొందారు.

సామాజిక ఉద్యమకారుడిగా తెలంగాణ జన సేన స్థాపించి సామాజిక తెలంగాణ సాధన లక్ష్యంగా అహర్నిశలు పరితపించిన ప్రభంజన్ మండల్ టీవీ ని స్థాపించి సోషల్ మీడియా ఛానల్ ద్వారా ఉద్యమాలు చివరి వరకు కొనసాగిస్తూ తుది శ్వాస వరకు సామాజిక న్యాయం కోసం మేం ఎంతో మందిమో మాకు అంత వాటా నినాదంతో బహుజన ఉద్యమాన్ని నడిపిస్తూ అనేక సభలు సమావేశాలు నిర్వహించారు. బహుజన మీడియా, ద వాయిస్ ఆఫ్ వాయిస్ లెస్ లాంటి ఎన్నో పుస్తకాలను రచించి బ్రతికున్నంత కాలం విద్యార్థులకు, సమాజానికి ఉపయోగపడినట్లే తన మరణానంతరం కూడా వైద్య విద్యార్థులకు తన శరీరం ఉపయోగపడాలనే సామాజిక స్ఫూర్తితో చివరగా తన భౌతిక దేహాన్ని సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జనగాం ప్రభుత్వ మెడికల్ కాలేజ్ కి సమర్పించారు.

ప్రభంజన్ మహోన్నతమైన ఆశయాన్ని కొనియాడుతూ వారి ఆశయాన్ని గౌరవించి నెరవేర్చిన భార్య డాక్టర్ రేఖ, కుటుంబ సభ్యులు పార్దిన దేహాన్ని వైద్య కళాశాలకు ఇచ్చినందుకు పలువురు ప్రముఖులు అభినందించారు. కుమారులు విశ్వామిత్ర, సత్యశోధక్ సోదరులు రమేష్, శ్రీనివాస్, వీరాస్వామి, డాక్టర్ దాడబోయిన శ్రీకాంత్, బావలు రవీంద్ర, బద్రి, రాంచందర్, రాజయ్యలకు గ్రామ మాజీ సర్పంచులు పుల్లయ్య, కొంరయ్య పోతన చైతన్య వేదిక సభ్యులు మరియు సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్ జాతీయ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి, వరంగల్ ఉమ్మడి జిల్లాల ప్రతినిధులు కర్రేటి శంకర్రావు, సి.హెచ్ దళపతి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు.

ప్రభంజన్ పార్థీవ దేహాన్ని హైదరాబాద్ ఆసుపత్రి నుండి పాలకుర్తి మండలం గూడూరు గ్రామానికి తీసుకొచ్చి తను స్థాపించిన పాఠశాలలో ప్రజల సందర్శనార్థం ఉంచారు. పాలకుర్తి నియోజకవర్గ ప్రజలే కాకుండా రాష్ట్ర నలుమూలల నుండి తరలివచ్చిన ప్రముఖులు ఆయనకు జోహార్లు తెలిపి ఘనంగా నివాళులు అర్పించారు. తెలంగాణ సాంస్కృతిక సారధి ఛైర్మన్ వెన్నెల గద్దర్, హిందూ మహాసభ వ్యవస్థాపక అధ్యక్షుడు బత్తుల సిద్ధేశ్వర్లు, ఆల్ ఇండియా ఒబిసి జాక్ ఛైర్మన్ సాయిని నరేందర్, తెలంగాణ ఉద్యమకారుల వేదిక రాష్ట్ర కన్వీనర్ సోమ రామమూర్తి, సిపిఐ ఎం ఎల్ లిబరేషన్ పార్టీ జనగామ జిల్లా కార్యదర్శి గుమ్మడిరాజుల సాంబయ్య, రజక రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు చాపర్తి కుమార్ గాడ్గే, న్యాయవాది కదిరే కృష్ణ, వివిధ సంఘాల అధ్యక్షులు కొంగర నరహరి, అమరేందర్, పెండ్లి అశోక్ బాబు, కోలా జనార్దన్ గౌడ్, మల్లేష్, సామాజిక ఉద్యమకారులు డాక్టర్ రాపోలు సత్యనారాయణ, బీసీ సంక్షేమ సంఘం నాయకులు పులి గణేష్, సంఘీ వెంకన్న, సింగారం దీపక్, మాజీ దేవస్థానం ఛైర్మన్ చిలువేరి కృష్ణమూర్తి, తిరుమలగిరి సర్పంచ్ పుల్లయ్య, గూడూరు తాజా మాజీ సర్పంచ్ మంద కొమురయ్య, ఎదునూరి మదర్, మాన్యపు విజేందర్ తదితరులు ఆయన అంతిమ యాత్రలో పాల్గొని ప్రభంజన యాదవ్ ఆశయాల సాధనకై కృషి చేస్తామని నినదించారు. జనగామ వైద్య కళాశాల వద్దకు టిఆర్ఎస్ నాయకులు డాక్టర్ చెరుకు సుధాకర్, సీనియర్ పాత్రికేయులు కన్నా పరుశరాములు తదితరులు చేరుకొని నివాళులు అర్పించారు.

# బీఆర్ఎస్ కు భారీ షాక్....

## - పార్టీ వీడిన ఇల్లంతకుంట మండల మాజీ సర్పంచులు

## - కాంగ్రెస్ కండువాలు కప్పి ఆహ్వానించిన కవ్వంపల్లి



ఇల్లంతకుంట,జూలై 16 (తెలంగాణ సేన ) : ఇల్లంతకుంట మండలానికి చెందిన పలువురు మాజీ సర్పంచులు, ముఖ్య నాయకులు బీఆర్ఎస్ పార్టీకి గుడ్‌బై చెబుతూ కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. బుధవారం ఎల్ఎండీ కాలనీలోని ప్రజాభవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ నూతనంగా చేరిన నేతలకు కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి మాట్లాడుతూ "కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలు, ప్రగతిశీల పాలన ప్రజల్ని ఆకట్టుకుంటున్నాయన్నారు.పార్టీ బలోపేతానికి ఎవరు కష్టపడి పనిచేస్తారో వారికి తగిన గౌరవం లభిస్తుందన్నారు. పార్టీ అంతర్గత వ్యవహారాలను నేరుగా తన దృష్టికి తీసుకురావాలని, బహిరంగ వేదికలపై మాట్లాడవద్దు" అని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి అందరూ కలిసి మెలిసి కృషి చేయాలని ఆయన కోరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో తిప్పాపూర్ గ్రామ మాజీ సర్పంచులు దమ్మని లక్ష్మి-లక్ష్మణ్, బొల్లవేణి మంజుల-రమేశ్, గాలిపెల్లి మాజీ సర్పంచులు అరుకుటి విజయలక్ష్మి-మల్లేశం, న్యాత పోచయ్య, జవారిపేట మాజీ సర్పంచ్ పల్లె శ్రీలత-రాజశేఖర్, ఉప సర్పంచ్ కొడుముంజ తిరుపతి, గాలిపల్లి ఉపసర్పంచ్ కాలువ దామోదర్, ఆ పార్టీ నాయకులు అయ్యన్నగారి భగవాన్ రెడ్డి, నర్సింహారెడ్డి,దండి మల్లేశం, దశనం ఆంజనేయులు, జవారిపేట నుంచి పల్లె ప్రణయ్ కుమార్, బెజ్జంకి రమేశ్, జేరిపోతుల పౌలు, బెజ్జంకి తిరుపతి, సిరవేణి మహేశ్, బి.యాది మల్లయ్య, ఏగుర్ల నర్సయ్య, ఏగుర్ల బాలయ్య, దమ్మని రాజు, దమ్మని అభినవ్, జేరిపోతుల కిషన్, అబ్బసాని మల్లయ్య, కొడిముంజ సత్తయ్య, సాంబ మంజుల, బొల్లవేణి నర్సయ్య తదితరులు ఉన్నారు.ఈ కార్యక్రమంలో ఇల్లంతకుంట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, పీసీసీ కోఆర్డినేటర్ పాశం రాజేందర్ రెడ్డి, మండల పరిషత్ మాజీ అధ్యక్షులు ఊట్కూరి వెంకటరమణారెడ్డి, గుడిసె అయిలయ్య యాదవ్, సింగిల్ విండో మాజీ ఛైర్మన్ ఐరెడ్డి మహేందర్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు జ్యోతి, పార్టీ నాయకులు ఎలగందుల ప్రసాద్, పసుల వెంకటి, చిట్టి ఆనంద్ రెడ్డి, ఆకుల సత్యం, యాదవ రెడ్డి, తీగల పుష్పలత, కె.మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ రూల్స్ ఎవ్వరి కోసం.... ?

## జవాబుదారీతనం వదిలేసిన వాహనదారులు... అధికారులు... ప్రజలు....

### ట్రాఫిక్ రూల్స్ పాటిద్దాం... బాధ్యతను నెరవేరుద్దాం... భద్రతను కలిపిద్దాం.




**తెలంగాణసేన :** ప్రపంచంలోనే అత్యున్నతమైన నగరాలలో హైదరాబాద్ మహానగరం ఒకటి, కోటికిపైగా నివసిస్తున్న ప్రజలు, మరి అలాంటి మేటి హైదరాబాద్ మహానగరంలో ట్రాఫిక్ సమస్యలు రోజురోజుకు పెరుగుతున్నాయి. ముఖ్యంగా కూడళ్లలో ట్రాఫిక్ జామ్ లు ఎక్కువగా ఉంటున్నాయి. రోడ్లు ఇరుకుగా ఉండటం, ఫుట్ పాత్ లను ఆక్రమించుకోవడం, సిగ్నల్స్ సరిగ్గా పనిచేయకపోవడం వంటి కారణాలు అందులో వాహనదారులు నియమనిబంధనలు పాటించకపోవడం. చాలా ప్రాంతాల్లో ఫుట్ పాత్ లను ఆక్రమించి దుకాణాలు లేదా ఇతర నిర్మాణాలు చేపట్టడం, తోపుడుబండ్లు రోడ్లపైననే నిలపడం వల్ల పాదచారులు రోడ్లపై నడవాల్సి వస్తుంది, వాహనాలు రోడ్ల మధ్యలో ఎదురెదురుగా నడిపిస్తున్నారు, విపరీతమైన ట్రాఫిక్ సమస్య ఏర్పడుతుంది, మరికొన్ని వాహనాలకు రద్దీగా ఉండే ప్రాంత్రాలలో రోడ్ల పక్కనే నిలిపివేస్తున్నారు, ఎప్పటికప్పుడు ప్రభుత్వం, అధికారులు చర్యలు తీసుకుంటున్నాము, కొత్త మార్గాలను అన్వేషిస్తునామని చెప్తూనే ఉన్నారు, అమలు ఎప్పుడు అనేది భేతాళుని ప్రశ్నల మిగిలిపోయింది, ట్రాఫిక్ అధికారులు ప్రజల ఆరోగ్యం మీద దృష్టి పెట్టి హెల్మెంట్ లేనివాళ్లకు చలాన్లు విధిస్తున్నారు, మరి ట్రాఫిక్ నియంత్రణకు ఎంత వరకు చర్యలు తీసుకుంటున్నారు అనేది ప్రత్యేక్షంగా చూస్తూనే వాళ్ళకే అర్థం అవుతుంది. ప్రజల నుంచి పన్నులు వసులు చేయడం ఎంత ముఖ్యమో, ప్రజలకు అందించాల్సిన విధులు కూడా అంతే అవసరం, వాహనదారులు ఎవ్వరివాళ్ళే ఒకటే పెనాలిటీ కదా, ఎవ్వరు చూడడం లేదు కదా అనే నిర్లక్ష్య ధోరణి ఎన్నో అవాంతరాలకు దారి తీసింది, పెనాలిటీ కట్టే వాళ్ళు ఎదో ఒక రూపంలో ఇతరుల నుంచే వసూలు చేస్తారు, అంటే వాళ్ళు చేసే తప్పులకు ఇతరులకు భారం అవుతుంది అనే ఆలోచన చేయకపోవడం శోచనీయం. అధికారులు ఫొటోస్ తీయడం జరిమానాలు విధించడం, వేసిన జరిమానాలు వసూలు చేయడమే కాకుండా, పది జరిమానాలు ఉన్న వాహనాలను సీజ్ చేయగలిగితే వాహనదారులలో మార్పు వస్తుంది. కేవలం డబ్బే ప్రదానం కాదు, ప్రాణమే ముఖ్యం అనేది ప్రతి ఒక్కరు గుర్తెరగాలి. చిన్నారులను వాహనాలలో పాఠశాలలు తీసుకెళ్లే తల్లిదండ్రులు ట్రాఫిక్ నియామలకు తగ్గట్టు ప్రవర్తించకపోవడం ఆ చిన్నారులకు పెద్దవాళ్లు చేసే చర్యలు సరైనవే అనే ఆలోచనలతో పెరుగుతారు, వాళ్ళు అలానే ట్రాఫిక్ నియమాలు పాటించకుండా ఉంటారు, ఈ చిన్న విషయాన్ని తల్లిదండ్రులు ఆలోచించకపోవడం పిల్లలకు పెనుశాపంగా మారుతుంది, వాళ్ళు నియంత్రణ కోల్పోయి ప్రయాణం చేస్తారు, అనుకోని ప్రమాదాలు జరిగితే బాధపడటం తప్ప ఇంకా ఏమి మిగలదు, రోడ్లపైన ఉండే జీబ్రా లైన్స్ గురించి కూడా చాల మందికి అవగాహనా లేకపోవడం అనేది ఆశ్చర్యకరమైన విషయాలే, ఉన్నతమైన చదువులు చదివినవాళ్ళు, ఉన్నతమైన ఉద్యోగాలు చేస్తున్న వాళ్ళు సైతం జీబ్రా లైన్స్ మీద వాహనాలను పార్కింగ్ చేస్తున్నారు, ఆర్టీసీ బస్సులు బస్సు స్టాండ్ వద్ద ఆగకుండా రోడ్ల మధ్యలో నిలిపివేయడం వెనక ఉండే వాహనాలకు ఎంత తీవ్రమైన ఇబ్బంది అనేది గ్రహించకపోవడం కూడా ఆశ్చర్యకరమే అవుతుంది. ప్రజలు బస్సు స్టాండ్ లో నిలువకుండా రోడ్ల మధ్యలో వచ్చి నిలబడం ఏకాల్సిన బస్సులు రోడ్ల మధ్యలో నిలువడం ఎందరితో ఇబ్బంది అని తెలిసినా కూడా అలానే ప్రవర్తించడం, ఫ్రీ లెఫ్ట్ వద్ద వాహనదారులు నిబంధనలు పాటించకపోవడం ఎవ్వరికి వాళ్ళు విపరీతధోరణిలో వెళ్లడం ఆందోళన కలిగించే విషయమే అవుతుంది, ట్రాఫిక్ అవగాహనా లేకుండా వాహనాలు నడపడం వలన ఇతర దేశాలలో, ఇతర రాష్ట్రాలలో హైదరాబాద్ నగరం మీద దురభిప్రాయం ఏర్పడే అవకాశం ఉంటుంది, తీసుకోవలసిన జాగ్రత్తలు, పాటించాల్సిన నియమాలు పాటించకపోవడం అందరి నిర్లక్ష్య ధోరణికి అద్దం పడుతుంది. ప్రజలైన, ప్రభుత్వమైనా వ్యాపార దృక్పధంతో కాకుండా సామజిక దృక్పధంతో ఆలోచిస్తే అనేక రకాల సమస్యలు రాకుండా నివారించే అవకాశం ఉంటుంది. హైదరాబాద్ నగర రోడ్ల అన్నిటికి ఒకవైపు ఉచిత పార్కింగ్ సౌకర్యాన్ని కలిపించి, మరోవైపు చిరు వ్యాపారుల తోపుడుబండ్లకు అవకాశం ఇస్తే చాల వరకు ట్రాఫిక్ సమస్యలు నివారణ అవుతాయి, అన్ని ప్రధాన జంక్షన్లలో ట్రాఫిక్ సిబ్బందిని అధికంగా నియమించి నిరంతరం ట్రాఫిక్ పర్యవేక్షణ జరిపితే కొంత వరకు ప్రజలలో మార్పు తీసుకరావడానికి అవకాశం ఉంటుంది. ట్రాఫిక్ నియమాల గురించి చిన్న తరగతి నుంచి కాలేజీ చదువుతున్న వారి అందరికి నిరంతరం ట్రాఫిక్ సమస్యల పట్ల అవగాహనా కలిపిస్తే వాళ్ళలో బాధ్యతను పెంపొందించే అవకాశం ఉంటుంది. చిన్న ఆలోచన పెను మార్పులకు దారితీస్తుంది, ట్రాఫిక్ నియంత్రణ ఎవ్వరికి వాళ్ళు తీసుకునే చిన్న మార్పు. అధికమైన ఫలితాలను తెస్తుంది.

**డాక్టర్. వై. సంజీవ కుమార్,**
ఫౌండర్ & ప్రెసిడెంట్,
స్కై ఫౌండేషన్,
9393613555,
94936135550



# ప్రీమియర్ ఎక్స్ ప్లోజివ్ లో గాయపడిన కార్మికుడికి కంపన్జషన్ ఇవ్వాలి

## - రాష్ట్ర మహిళా కార్పొరేషన్ చైర్ పర్సన్ బండ్రు శోభారాణి



**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన జూలై 16. :** ప్రీమియర్ ఎక్స్ ప్లోజివ్ లో గాయపడిన కార్మికుడు గుజ్జ బాలరాజు ను పరామర్శించి కంపెనీ కంపన్జ షన్ ఇవ్వాలని రాష్ట్ర మహిళా కార్పొరేషన్ చైర్ పర్సన్ బండ్రు శోభారాణి డిమాండ్ చేశారు. జిల్లాలోని యాదగిరిగుట్ట మండలం పెద్ద కందుకూరు ప్రీమియర్ ఎక్స్ ప్లోజివ్ కంపెనీ లోని , పి ఆర్ డి సి సెక్షన్ 2 ప్రమాదవశాత్తు పేలడంతో మండలంలోని తాళ్ల గూడెం గ్రామానికి చెందిన కార్మికుడు తీవ్ర గాయాల పాలై ,గత పది రోజులుగా సికింద్రాబాద్ యశోద ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటికి వెళుతున్న సందర్భంగా శోభారాణి పరామర్శించారు. వైద్యులను కండిషన్ వివరాలు అడిగి తెలుసుకొని, కంపెనీలో ప్రమాదానికి గురైన ప్రతి కార్మికుడికి కంపన్జేషన్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఆర్థిక సహాయం కింద రూ.5000 అందజేశారు.

# భూతగదాల కేసులో నలుగురి అరెస్ట్

## వివరాలు వెల్లడించిన సీఐ మల్లేష్



**ముధోల్:16జూలై(తెలంగాణ సేన న్యూస్)** : భూతగాదాల కేసులో నలుగు రి అరెస్టు చేసి రిమాండ్ కు పం పినట్లు ముధోల్ సిఐ మల్లేష్ తెలిపారు. బుధవారం మం డల కేంద్రమైన పోలీస్ స్టేషన్లో సిఐ విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. ముధోల్ మండలంలోని ఎడ్ బిడ్ గ్రామానికి చెందిన సాయ న్న మామ కాశీరంకు సంబం ధించిన వ్యవసాయ చేను 3 తొమ్మిది గుంటల చేనును సాయన్న సాగుచేసే వా డు. ఈ సంవత్సరం కాశిరాంకు వరుస కు కొడుకు ఐనా నారాయణ చేనులో కంది వేశాడు. ఈ వి షయం తెలుసుకున్న సాయన్న మంగళవారం తన కుటుంబ సభ్యులులైన భార్య ముత్తవ్వ, కూమార్తెలు సంధ్యా రాణి, స్వ ప్న లతో కలిసి చేను దున్ను తుండగా ఈ విషయం గమనిం చిన నారాయణ, నర్సయ్య, రుక్మబాయి, అనితలు కలిసి సాయన్నతో పాటు అతని కుటుంబ సభ్యుల పై కర్రలతో గొడ్డలితో దాడి చేశారు. దీంతో దెబ్బలు భరించలేక అరవడంతో దాడి చేసిన నలుగురు నారాయణ, నర్స య్య, రుక్మవ్వ, అనిత లు అక్కడి నుండి పరారయ్యా రు . బాధితులు 100 కాల్ కు డయల్ చేయడంతో ముధోల్ ఎస్సై బిట్ల పెర్సెస్ సంఘటన స్థలానికి చేరుకొని తీవ్ర గాయా లైన సాయన్న, సంధ్యారాణి, స్వప్నలకు చికిత్స నిమిత్తం భైంసా ఏరియా ఆసుపత్రికి తరలించారు. సాయన్న భార్య ముత్తవ్వ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ముధోల్ పోలీసులు కేసు నమోదు చేశారు. బుధవారం నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు సీఐ మల్లేష్ తెలిపారు.

# జిల్లాలో 9,374 ఇందిరమ్మ ఇల్లు

## - 11960 రేషన్ కార్డులు

## -మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ,ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ,కలెక్టర్ హనుమంతరావు కలెక్టరేట్ లో సమీక్షి



**భువనగిరి ప్రతినిధి ,తెలంగాణ సేన న్యూస్, జూలై 16** : జిల్లాలో 9,374 ఇందిరమ్మ ఇళ్లను , 11960 రేషన్ కార్డులను మంజూరు చేయడం జరిగిందని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వెల్లడించారు. బుధవారం కలెక్టరేట్ లో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ,కలెక్టర్ హనుమంతరావులతో ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల పై సమీక్ష నిర్వహించారు. ముందుగా అధికారులు మంత్రికి వివరిస్తూ, 6,836 ఇండ్లకు మార్క్ అవుట్ చేయడం జరిగిందని తెలిపారు. వివిధ దశల్లో జరుగుతున్న నిర్మాణ పనులను సంబంధిత అంశాలను మంత్రికి వివరించారు. ఇందిరమ్మ ఇండ్ల పురోగతి పై మంత్రి అడగగా సంబంధిత అధికారులు జిల్లాలో మొత్తం 9,374 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని , అందులో బాగంగా 6,836 ఇండ్లు మార్క్ ఔట్ చేయడం జరిగిందని, ఇంకొన్ని వివిధ దశలో ఉన్నాయని మంత్రికి వివరించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల లో అతి పేద లబ్ధిదారులకు మహిళా సంఘాల ద్వారా జిల్లాలో రుణాలు ఇప్పించామని తెలిపారు. జిల్లాలో అర్హులైన లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డుల గురించి సంబంధిత అధికారులు మంత్రికి వివరిస్తూ జిల్లాలో 11960 రేషన్ కార్డ్ లు మంజూరు చేయడం జరిగిందని అట్టి కార్డ్ ల కు 38,328 కుటుంబ సభ్యులు కలిగి ఉన్నారని, ఇవి కాక మెంబర్ ఎడిషన్ కింద 33879 కార్డ్ లకు గాను 56,645 కుటుంబ సభ్యులను కొత్తగా చేర్చడం జరిగింది అన్నారు. అదే విధముగా జిల్లా లో మొత్తం 45,839 కార్డు లకు గాను 94,973 కుటుంబ సభ్యులను నమోదు చేయడం జరిగిందని మంత్రికి వివరించారు కార్యక్రమంలో స్థానిక సంస్థ ల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, భువనగిరి రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణారెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# తెలంగాణ సంస్కృతి పడేలా బోనాల పండుగ



**ముధోల్:16జూలై(తెలంగాణ సేన న్యూస్)** : తెలంగాణ సంస్కృతి పడేలా బోనాల పండుగను నిర్వహించడం జరిగిందని శ్రీ సరస్వతి శిశు మందిర్ ఉన్నత పాఠశాల ప్రధాన చార్యులు సారథి రాజు అన్నారు. బుధ వారంమండలం కేంద్రమైన ముధోల్ లోని శ్రీ సరస్వతి ఉన్నత పాఠ శాలలో బోనాల పండుగాను నిర్వహిం చారు. ముందుగా పాఠశాలలో విద్యార్థులు వేషధారణలతో ఘటాలు( బోనాలు) ఎత్తుకు న్నారు. ఘటాలకు పూజలను విద్యార్థులు నైవేద్యాలు, బోనా లు సమర్పించారు.ఈ యేడు పాడిపంటలు పండి ఆయురా రోగ్యాలతో జీవించాలని మ హంకాళి మాతను వేడుకున్నా రు. అనం తరం విద్యార్థులు చేసిన సంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు పలువురిని అలరిం చారు.ఈ కార్యక్రమంలో పాఠ శాల కమిటీ సభ్యులు, ఆచా ర్యులు పాల్గొన్నారు

# హక్కుల సాధనకు ఐక్యత కీలకం

## కుమ్మరుల జిల్లా కన్వీనర్ దరిపెల్లి ప్రవీణ్ కుమార్

## తుర్కపల్లి మండల కన్వీనర్ గా దేవరుప్పల ఐలయ్య



**భువనగిరి ప్రతినిధి ,తెలంగాణ సేన న్యూస్ ,జూలై 16.** :హక్కుల సాధనకు ఐక్యతనే కీలకం అని కుమ్మరుల సంఘం జిల్లా కన్వీనర్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ వెల్లడించారు. బుధవారం తుర్కపల్లి మండల కేంద్రంలో కుమ్మరుల నూతన ఆడహక్ కమిటీని ఎన్నుకున్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, కుల అభివృద్ధి కోసం అందరూ కలిసికట్టుగా అహర్నిశలు కృషి చేయాలని కోరారు. మునుముందు రాజకీయంగా గుర్తింపు రావడానికి ఐక్యంగా ఉండాలని ఆ క్రమంలోనే అభివృద్ధి చెందుతామన్నారు. తుర్కపల్లి మండల అడహక్ కమిటీ కన్వీనర్ గా దేవరప్పల ఐలయ్య , కో కన్వీనర్ గా నాగాయపల్లి శివరాములు ను ఏకగ్రీవంగాఎన్నుకున్నారు. సభ్యులుగా జూవిలీకపల్లి ఆంజనేయులు, దేవరుప్పల మల్లేష్, ఇంద్రపాల సత్యనారాయణ అల్లాదుర్గం కరుణాకర్, రేణిగుంట భాస్కర్, ఆలేటి శ్రీశైలం, బేతాళ బిక్షపతి, జాగిలాపురం సత్యనారాయణ, కొలనుపాక కొండల్ దుబ్బాక పాండు, దుబ్బాక భాస్కర్, ఇంద్రపాల బాలకృష్ణ, అల్లాదుర్గం సత్యనారాయణ, కొలిచిలిమి రాజు, ఇంద్రపాల ఆనంద్, జీవిలీకపల్లి మహేష్, చిగుళ్ల బాలకృష్ణ, జీవిలీకపల్లి రాజు, నాగాయపల్లి వెంకటేష్ లు ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కో కన్వీనర్ ఓరుగంటి గోపాల్ , సభ్యులు శనగరపు కృష్ణ , తుర్కపల్లి కుమ్మరి సంఘం సభ్యులు వృత్తిపరమైన ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా ప్రమాణ స్వీకరణ కార్యక్రమం




**భైంసా:జూలై 16:తెలంగాణ సేన న్యూస్.** : భైంసా పట్టణంలో గల నారాయణ పాఠశాలలో ప్రమాణ స్వీకరణ కార్యక్రమన్నీ ఘనంగా నిర్వహించారు.మంగళవారము రోజున పాఠశాలలో నిర్వహించిన క్యాబినెట్ ఎన్నికలలో గెలుపు పొందిన హెడ్ బాయ్, హెడ్ గర్ల్ మరియు క్లబ్ కెప్టెన్ ల చేత పాఠశాల ప్రిన్సిపాల్ ప్రమాణ స్వీకర%శీ% చేయించారు.అలాగే గెలుపు పొందిన విద్యార్థులకు బ్యాడ్జెస్ తో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎ.జి.యం ప్రసాద్, ప్రిన్సిపాల్ ప్రభు,కో ఆర్డినేటర్ నరేష్, ఆర్. యస్.టీ రవితేజ మరియు ఉపాధ్యాయుల బృందం విద్యార్థులను అభినందించారు.

# జీవాలకు సీజనల్ గా వచ్చే వ్యాధులకు ప్రభుత్వం

# అన్ని రకాల మందులు ఉచితంగా పంపిణీ చేయాలి

## జిఎంపిఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో డివిహెచ్ఓ కు వినతి పత్రం.



**మహబూబాబాద్. టౌన్ తెలంగాణ సేన జులై 16 :** సీజన్ గా వచ్చే వ్యాధులకు జీవాలకు ప్రభుత్వం ఉచితంగా నట్టల మందులు వ్యాక్సిన్లు ఉచితంగా పంపిణీ చేయాలని గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోల్లం అశోక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో గొర్రెలు మేకల పెంపకందార్ల సంఘం మహబూబాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా పశువైద్యాధికారి గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం జిఎంపిఎస్ జిల్లా అధ్యక్షులు పయ్యావుల మల్లయ్య, అధ్యక్షతన జరిగిన సమావేశంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం అశోక్ పాల్గొని గ్రామాలలో సీజన్లో వచ్చే వ్యాక్సిన్స్ సరైన సమయంలో రావడం లేదని, దాని ద్వారా గొర్రెల పెంపకం దారులు ప్రైవేటు వైద్యంపై ఆధారపడాల్సిన అవసరం వస్తుందని, ఇదే అదునుగా చూసి ప్రైవేట్ వ్యాపారస్తులు వెయ్యిల రూపాయలు గొర్ల కాపరులను మోసం చేస్తున్నారని, కాబట్టి నీలి నాలుక వ్యాధి వచ్చే సమయం లో గొర్రెలు, మేకలకు సంబంధించిన బ్లూటంగ్ వ్యాక్సిన్ ప్రభుత్వం సరఫరా నిలిపివేసిందని, దానిని వెంటనే పునరుద్ధరించి ఈ సీజన్ కు గొర్రెల పెంపకం దారులకు ఉచితంగా వ్యాక్సిన్ సీజన్ లో వచ్చే వ్యాధులకు మందులు ఇవ్వాలని వారు కోరారు. గత రెండు సంవత్సరాలుగా గొర్రెలు, మేకలకు ప్రభుత్వం సరఫరా చేసే నట్టల మందు రావడంలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి నట్టల మందులను వెంటనే రాష్ట్రవ్యాప్తంగా పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవాలని వారు అన్నారు. అదేవిధంగా మండలాలలో ప్రభుత్వ పశు వైద్యశాలకు సరైన మందులు ప్రభుత్వ నుండి రావడం లేదు, సరఫరాను పెంచాలని గొర్రెలు, మేకలకు సరిపోను మందులు ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేయాలని, పశు సంవర్ధక శాఖ మంత్రి కూడా ఉన్నారు కాబట్టి పశువుల మందుల కోసం ప్రత్యేకమైన బడ్జెట్ పెట్టి మందులకు ఇబ్బంది లేకుండా చూడాలని వారు కోరారు. జిల్లాలో ఖాళీగా ఉన్న వెటర్నరీ సిబ్బంది పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, శిధిలావస్థలో ఉన్న పశు వైద్యశాలలను గుర్తించి నూతన భవనాలను నిర్మించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షులు గండ్రకోట కుమార్,చలగొల్ల మల్లయ్య,కుండే అశోక్, నేతుల రాకేష్, దేవనబోయిన శ్రీను,అమడగని దామోదర్ ,రఘు, బెల్లి రాజు, గూదె రమేష్, ఏండ్ల శ్రీను, ప్రభుత్వ పశు వైద్యులు అశోక్ ,వెంకన్న,విజయ్, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ నిర్మల్ స్ఫూర్తి ఆధ్వర్యంలో

# విద్యార్థులకు మోటివేషన్ తరగతులు

## ప్రముఖ మోటివేషన్ స్పీకర్ వాడేకార్ లక్ష్మణ్






**భైంసా:జూలై 16:తెలంగాణ సేన న్యూస్. :** భైంసా పట్టణంలోని ప్రభుత్వ ఆశ్రమ గర్ల్స్ హై స్కూల్ లో ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ నిర్మల్ స్ఫూర్తి ఆధ్వర్యంలో విద్యార్థుల కోసం ప్రత్యేకంగా మోటివేషన్ తరగతులు నిర్వహించబడినాయి. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రముఖ మోటివేషన్ స్పీకర్ వాడేకార్ లక్ష్మణ్ గారు ముఖ్య వక్తగా మాట్లాడుతూ %-% "విద్యార్థులుగా మనం సమయాన్ని విలువైనదిగా భావించి, మంచి లక్ష్యాన్ని ఏర్పరచుకొని దిశగా చదువుకోవాలి. మనపై మనకి నమ్మకం కలిగి ఉండాలి. క్రమశిక్షణతో జీవించి, పట్టుదలతో ముందుకు సాగితే తప్పక ఉన్నత శిఖరాలను అధిరోహించగలం" అని విలువైన సూచనలు చేశారు. ఈ తరగతిలో మరో మోటివేషన్ స్పీకర్ అనిల్ దుగ్గే గారు కూడా పాల్గొని విద్యార్థులలో తాత్కాలిక ఓటములను అధిగమించే విధానం, ఆత్మవిశ్వాసం, మరియు లక్ష్య సాధనపై స్ఫూర్తిదాయకమైన సూచనలు అందించారు. అలాగే అదే రోజు భైంసా పట్టణంలోని ప్రభుత్వ %ూా% నగర్ హై స్కూల్ లో పదవ తరగతి విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసంపై ప్రత్యేక శిక్షణా తరగతులు నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా వాడేకార్ లక్ష్మణ్ గారు మాట్లాడుతూ - ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ ఫౌండర్ గంపా నాగేశ్వర్ రావు గారు గత 20 సంవత్సరాలుగా ఉచితంగా దేశవ్యాప్తంగా విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసం శిక్షణ అందిస్తూ వస్తున్నారు. ఆ విధంగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకూ ఉచితంగా ఇంపాక్ట్ తరగతులు అందిస్తున్నాం అని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, లక్ష్య స్పష్టత, సమయపాలన వంటి నైపుణ్యాలను పెంపొందించడంలో ఈ తరగతులు ఉపయోగకరంగా నిలిచాయి.

# నాయకత్వం అనేది హోదా కోసం కాదు... ప్రజల సేవ !

## ఘట్కేసర్- యాదాద్రి ఎంఎంటీఎస్ ప్రాజెక్టు ఎంపీ చామల కృషి శాశ్వత వనరు

## తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు డాక్టర్ బోయినపల్లి రేఖ






**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్ జూలై 16** : నాయకత్వం అనేది హోదా కోసం కాదు... ప్రజల సేవ కోసం అని ! తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షురాలు డాక్టర్ బోయలపల్లి రేఖ వివరించారు. బుధవారం మీడియాకు వెల్లడిస్తూ, ఘట్కేసర్ - యాదాద్రి ఎంఎంఎం టీఎస్ ప్రాజెక్టు పునరుద్ధరణకు ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి కృషి, భవిష్యత్తు తరాలకు ఉపయోగపడే ఒక శాశ్వత వనరుగా పేర్కొన్నారు.అందుకు ఆమె, ఎంపీకిహృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఒక ప్రాజెక్టు ఆమోదం పొందిన దశ నుండి నిధులు విడుదలై కార్యరూపం దాల్చే వరకు జరిగే ఉద్యమం వెనుక ఉండేది నిజమైన నాయకత్వం అని అభివర్ణించారు.ఘట్కేసర్ - యాదాద్రి మధ్య 33 కిలోమీటర్ల ఎంఎంఎం టీఎస్ రైలు ప్రాజెక్టు పునరుద్ధరణకు కేంద్రం నుంచి రూ.100 కోట్లు మంజూరైన సందర్భంలో,ఎంపీ అచంచలమైన కృషిని మేము గర్వంతో ప్రశంసిస్తున్నాం అని తెలిపారు. ఈ ప్రాజెక్టు 2016లోనే ఆమోదం పొందినప్పటికీ, గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా పనులు ప్రారంభించక మిగిలిపోయింది అని ఆరోపించారు. పార్లమెంట్ లో జీరో అవర్ లో ఈ అంశాన్ని ప్రస్తావించడం ద్వారా మరోసారి ప్రాజెక్టుకు ప్రాధాన్యత తీసుకొచ్చారు అని అదే ఫలితంగా కేంద్ర రైల్వే మంత్రిత్వ శాఖ ఈ ప్రాజెక్టును పూర్తి నిధులతో చేపట్టి, మొదటి దశగా రూ.100 కోట్లు కేటాయించడం ఒక చారిత్రాత్మక విజయం అన్నారు. ఇప్పటిదాకా జాప్యం చెంది ఉండటం వెనుక రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యం వల్లే అని,కేంద్రం నిఖార్సైన సహకారం, ఎంపీ కృషి వల్ల ప్రజలకు ఊరట లభించింది పేర్కొన్నారు. ఇది మాటల నాయకత్వం కాదు%ౌ% మార్పు కోసం నిత్యం కృషి చేసే నాయకత్వం తో సాధ్యం అని ఎంపీ నిరూపించారు అని ప్రశంసించారు.

ఈ ప్రాజెక్టు భవిష్యత్ తరాల కోసం ఉపయోగపడే ఒక శాశ్వత వనరుగా మారుతుంది అని,ఈ విజయం భువనగిరి ప్రజలకు గర్వకారణం గా చామల ను గెలిపించిన ప్రజలకు ఇది న్యాయం చేసిన రోజుగా చరిత్రలో నిలిచిపోతుంది అని అభిప్రాయపడ్డారు.

# పచ్చదనం పెంపకంలో నిర్లక్ష్యం - నిధుల దుర్వినియోగం






**నిర్మల్:జూలై 16:తెలంగాణ సేన న్యూస్.** :వన మహోత్సవం పేరుతో రాష్ట్రవ్యాప్తంగా ప్రతి సంవత్సరం కోట్ల సంఖ్యలో మొక్కలు నాటడం, తద్వారా పచ్చదనాన్ని పెంపొందించడం అనే లక్ష్యంతో ప్రభుత్వం కార్యక్రమాలు చేపడుతోంది. అయితే, ఈ మహత్తర కార్యక్రమంలో ప్రభుత్వాలు ప్రదర్శిస్తున్న నిర్లక్ష్యం తీవ్ర విమర్శలకు దారితీస్తోంది. నాటిన మొక్కలకు సరైన రక్షణ లేకపోవడం, వాటిని సంరక్షించడానికి అవసరమైన చర్యలు తీసుకోకపోవడం వల్ల వాటిలో గణనీయమైన సంఖ్యలో మొక్కలు చనిపోతున్నాయి. దీనితో, పచ్చదనం కోసం కేటాయించిన కోట్ల రూపాయల నిధులు వృథా అవుతున్నాయని, ఇది ప్రభుత్వాల దూరదృష్టి లోపాన్ని, అధికారుల అలసత్వాన్ని స్పష్టం చేస్తోందని ఆరోపణలు బలపడుతున్నాయి.

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద గ్రామ పంచాయతీల ద్వారా ప్రతి గ్రామంలో వేల సంఖ్యలో మొక్కలు నాటబడుతున్నాయి. ప్రభుత్వ లెక్కల ప్రకారం, ఒక్కో గ్రామంలో సుమారు 35 వేల నుండి 50 వేల వరకు మొక్కలు నాటుతున్నట్లు నివేదించబడుతోంది. అయితే, క్షేత్రస్థాయిలో పరిస్థితులు అందుకు భిన్నంగా ఉన్నాయి. నాటిన మొక్కలకు రక్షణ కవచాలు లేకపోవడం, కనీసం నెలకు ఒకసారి కూడా నీళ్లు పోయకపోవడం వంటి ప్రాథమిక సంరక్షణ లోపాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. దీని ఫలితంగా, నాటిన మొక్కలలో అధిక శాతం చనిపోతున్నాయని పర్యావరణవేత్తలు, స్వచ్ఛంద సంస్థలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. మొక్కలు రక్షించబడినట్లుగా రికార్డులలో చూపిస్తూ, పెద్ద ఎత్తున నిధులు విడుదల అవుతున్నాయనే ఆరోపణలు లక్షలాది రూపాయల దుర్వినియోగానికి దారితీస్తున్నాయి. ఉదాహరణకు, ఒక జిల్లాలో కోటిన్నరకు పైగా మొక్కలు నాటుతున్నట్లు నివేదించినా, తదుపరి వర్షాకాలం నాటికి పది శాతం కూడా జీవించి ఉండటం లేదనే వాదనలు వినిపిస్తున్నాయి. ఈ నిర్లక్ష్యానికి బాధ్యులైన అధికారులపై ఎటువంటి చర్యలు లేకపోవడం వల్ల, ఈ సమస్య ఏటా పునరావృతమవుతోంది. ప్రతి సంవత్సరం జూన్ నెలలో వన మహోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తూ వందల కోట్ల రూపాయలు మొక్కలు నాటడానికి ఖర్చు చేస్తున్నారు. అయితే, నాటిన మొక్కలలో ఎన్ని రక్షించబడ్డాయి, ఎంత ఖర్చు సమర్థవంతంగా వినియోగించబడింది అనే అంశాలపై పారదర్శకమైన, సమగ్రమైన అంచనా, ప్రణాళిక కొరవడుతోంది. పచ్చదనం పెంపకానికి కేటాయించిన ఈ కోట్లాది రూపాయల నిధులు వృథా అవుతున్నాయని, వీటిని ప్రజా సంక్షేమ పథకాలకు కాకుండా, పచ్చదనం పేరుతో దుర్వినియోగం చేస్తున్నారనే తీవ్ర విమర్శలున్నాయి. ప్రభుత్వాలు దీర్ఘకాలిక దృష్టి లేకుండా కేవలం మొక్కలు నాటడంపైనే దృష్టి సారించి, వాటి సంరక్షణకు అవసరమైన నిరంతర ప్రణాళికలను విస్మరిస్తున్నాయనే అభిప్రాయం ప్రజల్లో బలంగా నాటుకుంది. గత కెసిఆర్ ప్రభుత్వం నుండి ఇప్పటి

రాష్ట్ర ప్రభుత్వం వన మహోత్సవంపై ఏటా ఖర్చు చేస్తున్న నిధుల లెక్కలు, గత ప్రభుత్వాలతో పోలిస్తే ప్రస్తుత ప్రభుత్వం ఎంత ఖర్చు చేసింది అనే పూర్తి వివరాలు ప్రజలకు అందుబాటులో లేవు. ఈ వివరాలను అటవీ శాఖ, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలు సంయుక్తంగా విడుదల చేయాలి. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ ఏర్పాటు చేసిన తెలంగాణకు హరితహారం కార్యక్రమం ద్వారా 2015-16 నుండి 2022-23 వరకు సుమారు 270 కోట్ల మొక్కలు నాటినట్లు ప్రభుత్వ అంచనాలు చెబుతున్నా, వీటిలో రక్షించబడిన మొక్కల సంఖ్య మరియు చనిపోయిన మొక్కల సంఖ్యపై స్పష్టమైన, జిల్లాల వారీగా, గ్రామాల వారీగా ఆడిట్ చేయబడిన వివరాలు లేవు. జిల్లా కలెక్టర్లు వన మహోత్సవం అమలు, మొక్కల సంరక్షణపై లోతైన అధ్యయనం, పర్యవేక్షణ చేయడంలో విఫలమవుతున్నారనే తీవ్ర విమర్శలున్నాయి. వారు కేవలం సమావేశాలు నిర్వహించి, నివేదికలు సమర్పించడంపైనే దృష్టి సారిస్తున్నారని, క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితిని తెలుసుకోవడం లేదని ఆరోపణలు వస్తున్నాయి. జిల్లా స్థాయిలోని ప్లాంటేషన్ కమిటీలు నామమాత్రంగా పనిచేస్తున్నాయని, నిధులు సక్రమంగా వినియోగమవుతున్నాయో లేదో పరిశీలించడంలో విఫలమవుతున్నాయని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇది అధికారుల జవాబుదారీతనం లేకపోవడానికి నిదర్శనంగా కనిపిస్తుంది.

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (%వీ+చీ=జు+ూ%) కింద మొక్కలు నాటడం, వాటిని సంరక్షించడం కోసం ప్రతి సంవత్సరం వందల కోట్ల రూపాయలు ఖర్చు అవుతున్నాయి. మొక్కల పెంపకం, రక్షణ కవచాల కొనుగోలు, రవాణా, మరియు కూలీల వేతనాలకు ఈ నిధులు కేటాయించబడతాయి. గత ప్రభుత్వ హయాంలో (ఉదాహరణకు, 2014-2018) వన మహోత్సవం మరియు హరితహారం కార్యక్రమాల కింద MGNREGS ద్వారా సుమారు రూ. 1,500 - 2,000 కోట్లకు పైగా ఖర్చు చేసినట్లు అంచనా. అయితే, ఇందులో ఎంత మొక్కల సంరక్షణకు, ఎంత కొత్త మొక్కలకు అనేది స్పష్టంగా విభజన లేదు. ప్రస్తుత ప్రభుత్వం హయాంలో (2018 నుండి ఇప్పటివరకు) వన మహోత్సవం/హరితహారం కొనసాగింపులో MGNREGS నిధుల వినియోగం సుమారు రూ. 3,000 - 5,000 కోట్లకు పైగా చేరి ఉంటుందని అంచనా. చాలా వరకు నిధులు మొక్కలు నాటే ప్రక్రియతోనే ముగుస్తున్నాయని, తదనంతర సంరక్షణకు నిధులు సరిపోవడం లేదని లేదా ఉన్న నిధులు దుర్వినియోగం అవుతున్నాయని నిపుణులు విశ్లేషిస్తున్నారు. కేవలం మొక్కలు నాటడమే కాకుండా, వాటి సంరక్షణకు దీర్ఘకాలిక, శాస్త్రీయమైన ప్రణాళికలు రూపొందించాలి. రక్షణ కవచాల ఏర్పాటు, క్రమం తప్పకుండా నీరు పోయడం, వాటి పెరుగుదలను సాంకేతికంగా పర్యవేక్షించడం (ఉదాహరణకు జియో-ట్యాగింగ్) వంటి చర్యలు తప్పనిసరి. అధికారుల జవాబుదారీతనాన్ని పెంచి, నిర్లక్ష్యం వహించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. అప్పుడే వన మహోత్సవం కేవలం ఒక తూతూమంత్రపు కార్యక్రమంగా కాకుండా, నిజమైన పచ్చదనాన్ని పెంపొందించే ఉద్యమంగా మారి, భవిష్యత్ తరాలకు ప్రయోజనకరంగా ఉంటుంది. ఈ విషయంలో ప్రభుత్వాలు మరింత పారదర్శకంగా వ్యవహరించడం, ప్రజల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం అత్యవసరం.

వెంక గారి భూమయ్య
సీనియర్ జర్నలిస్ట్ విశ్లేషణ
9848559863



# మాన్‌సూన్.. మసాలా! సుగంధ ద్రవ్యాలు..




ఆహార పదార్థాలకు అద్భుతమైన రుచిని అందిస్తాయి. ఘాటైన వాసనలతో వంటలను పరిమళ భరితంగా మార్చేస్తాయి. సుగంధ ద్రవ్యాలు.. ఆహార పదార్థాలకు అద్భుతమైన రుచిని అందిస్తాయి. ఘాటైన వాసనలతో వంటలను పరిమళ భరితంగా మార్చేస్తాయి. అంతేకాదు.. ఆరోగ్యాన్ని కాపాడటంలోనూ ఇవి ముందుంటాయి. అయితే, మాన్‌సూన్ సీజన్‌లో.. మసాలా దినుసులు త్వరగా పాడవుతాయి. వర్షాకాలపు తేమతో.. సుగంధాన్ని కోల్పోయి పనికిరాకుండా పోతాయి. అలా కాకుండా ఉండాలంటే.. ఈ చిట్కాలుఎంతగానో ఉప యోగపడతాయి. వర్షాకాలంలో గాలిలో తేమ పెరుగుతుంది. దాంతో మసాలా పొడులు ముద్దగా అయిపోతాయి. ఇతర దినుసులు, సుగంధ ద్రవ్యాలపై బూజు, ఫంగస్ లాంటివి పెరుగుతాయి. అందుకే.. నిల్వ చేయడానికి ముందే సుగంధ ద్రవ్యాలను కొద్దిగా వేయించాలి. దీనివల్ల వాటిల్లో తేమ తగ్గిపోతుంది. నిల్వ సామర్థ్యం పెరుగుతుంది. అంతేకాదు, ఈ సింపుల్ డ్రై రోస్టింగ్‌తో అవి మరింత రుచికరంగా మారుతాయి. తేమ వల్ల ఇనుప డబ్బాలు తుప్పు పడుతుంటాయి. వాటిలో నిల్వచేసిన మసాలాల్లోనూ ఈ తుప్పు కలిసిపోయి..అనారోగ్యాన్ని కలిగిస్తాయి. కాబట్టి, సుగంధ ద్రవ్యాలను గాజు పాత్రలలో నిల్వ చేయండి. గాలి చొరబడని ఎయిర్‌టైట్ కంటైనర్లను వాడండి.కిచెన్‌లో తేమ ఎక్కువగా ఉండే సింక్, వాష్ ఏరియాలకు మసాలా డబ్బాలను దూరంగా ఉంచండి. అలాగే, ఆ డబ్బాలపై సూర్యకాంతి నేరుగా పడకుండా చూసుకోండి.మసాలా దినుసులను వాడటానికి ముందు.. చేతులను శుభ్రంగా కడుక్కొని, పొడి వస్త్రంతో బాగా తుడుచుకోవాలి. లేకుంటే.. సూక్ష్మక్రిములు, బ్యాక్టీరియాతో అవి కలుషితమైపోతాయి.చాలామంది అన్ని దినుసులను ఒక్క డబ్బాలోనే నిల్వచేస్తారు. దీనివల్ల వాటి సహజసిద్ధమైన రుచి మారుతుంది. బదులుగా.. ఒక్కో దినుసును ఒక్కో డబ్బాలో నిల్వచేయండి

# అతిగా తింటే అనర్థమే! గుమ్మడి విత్తనాలు..

అనేక పోషకాలతో నిండి ఉంటాయి. ఇందులో లభించే ప్రొటీన్, ఫైబర్, మంచి కొవ్వులు, విటమిన్లు, మినరల్స్.. ఆరోగ్యానికి ఎంతో మేలుచేస్తాయి. పరిమితికి మించితే మాత్రం.. ఆరోగ్యంపై చెడు ప్రభావాలను చూపిస్తాయి. గుమ్మడి విత్తనాలు.. అనేక పోషకాలతో నిండి ఉంటాయి. ఇందులో లభించే ప్రొటీన్, ఫైబర్,మంచి కొవ్వులు, విటమిన్లు, మినరల్స్.. ఆరోగ్యానికి ఎంతో మేలుచేస్తాయి. పరిమితికి మించితే మాత్రం.. ఆరోగ్యంపై చెడు ప్రభావాలను చూపిస్తాయి.గుమ్మడి విత్తనాల్లో ఫైబర్ అధికంగా ఉంటుంది. తక్కువ మోతాదులో తీసుకుంటే జీర్ణక్రియకు సహాయపడుతుంది. ఎక్కువైతే.. కడుపునొప్పి, గ్యాస్ సమస్యలు, మలబద్ధకం, డయేరియా లాంటివి ఇబ్బంది పెడతాయి.వీటిలో క్యాలరీలు ఎక్కువే! మోతాదుకు మించి తీసుకుంటే.. బరువు



పెరుగుతారు.కొందరిలో గుమ్మడి విత్తనాలు అలెర్జీని కలిగిస్తాయి. గొంతులో చికాకు, దగ్గుతోపాటు తలనొప్పికీ కారణం అవుతాయి. ఇంకొందరిలో చర్మంపై దద్దుర్లు కనిపిస్తాయి. ఇలాంటి లక్షణాలు కనిస్తే.. గుమ్మడి విత్తనాలను తినకపోవడమే మంచిది.లోబీపీ (హైపోటెన్షన్) ఉన్నవారు.. గుమ్మడి గింజలకు దూరం పాటించాలి. ఇందులో ఉండే యాంటి ఆక్సిడెంట్లు.. రక్తపోటును తగ్గించడంలో సహాయపడతాయి. కాబట్టి, లోబీపీ వారికి మరింత ఇబ్బందిని కలిగిస్తాయి.ఇక పిల్లలకు చాలా తక్కువగా అందివ్వాలి. లేకుంటే.. కడుపునొప్పి, విరేచనాలు ఇబ్బంది పెట్టే అవకాశం ఉంటుంది. కాబట్టి, పిల్లలతోపాటు పెద్దలు కూడా.. గుమ్మడి గింజలు తీసుకునేటప్పుడు జాగ్రత్తగా వ్యవహరించాలి

# రోజుకు ఎన్ని గుడ్లు?

అన్ని వయసుల వారికి గుడ్డును ఆరోగ్యకరమైన ఆహారంగా పరిగణిస్తారు. ప్రొటీన్లు పుష్కలంగా ఉండే గుడ్లలో విటమిన్లు, ఒమేగా-3 ఫ్యాటీ ఆమ్లాలు కూడా సమృద్ధిగానే ఉంటాయి. అయితే, రోజుకు ఎన్ని గుడ్లు తినొచ్చు అనే విషయంలో చాలామందికి సందేహాలు ఉంటాయి.అన్ని వయసుల వారికి గుడ్డును ఆరోగ్యకరమైన ఆహారంగా పరిగణిస్తారు. ప్రొటీన్లు పుష్కలంగా ఉండే గుడ్లలో విటమిన్లు, ఒమేగా-3 ఫ్యాటీ ఆమ్లాలు కూడా సమృద్ధిగానే ఉంటాయి. అయితే, రోజుకు ఎన్ని గుడ్లు తినొచ్చు అనే విషయంలో చాలామందికి సందేహాలు ఉంటాయి. వయసు, బరువు, లింగం, శారీరక శ్రమ తదితర అంశాల మీద ఇది ఆధారపడి ఉంటుంది. అయినప్పటికీ కూడా ఎన్ని తినాలనే దానిమీద ఇప్పటి వరకైతే ఎలాంటి పరిమితులూ లేవు.

**తెల్లసొన మాత్రమే**

గుండెజబ్బుల ముప్పు ఉన్నవాళ్లు పచ్చసొన విడిచిపెట్టి తెల్లసొన మాత్రమే తినాలి. గుండె జబ్బులు, టైప్ 2 డయాబెటిస్, అధిక ఎల్‌డిఎల్ కొలెస్ట్రాల్ స్థాయిలు ఉన్నవాళ్లు మాత్రం వారానికి ఏడు (అంటే రోజుకు ఒకటి చొప్పున) గుడ్లు తినొచ్చు.ఓ మోస్తరు గుడ్డు 5 గ్రాముల ఆరోగ్యకరమైన అన్‌శాచురేటెడ్ ఫ్యాట్, 6 గ్రాముల నాణ్యమైన ప్రొటీన్, విటమిన్ డి, విటమిన్ బి, 186 మిల్లీగ్రాముల



కొలెస్ట్రాల్‌తోపాటు మెదడు పనితీరును మెరుగుపరిచే ముఖ్యమైన పదార్థం కోలిన్‌ను కలిగి ఉంటుంది. ఇక గుడ్డు పచ్చసొన విటమిన్లు, మినరల్స్, ఆరోగ్యకరమైన కొవ్వులకు గని.అవసరం ప్రధానంఇక రోజుకు ఎన్ని గుడ్లు తినాలనేది మీ ఆరోగ్యం, ఆహార అవసరాల మీద ఆధారపడి ఉంటుంది. ఆరోగ్యవంతులు రోజుకు 1 3 గుడ్లు తినొచ్చు. చురుకైన జీవనశైలి కలిగిన వాళ్లు, అథ్లెట్లు 2 4 గుడ్ల వరకు లాగించవచ్చు.ఇక స్త్రీలైతే రోజుకు 1 నుంచి 2 గుడ్లు తినడం మంచిది. గర్భధారణ సమయం, మెనోపాజ్ దశలో ఉన్నవాళ్ల ఎముకల ఆరోగ్యానికి గుడ్డులో ఉండే విటమిన్ డి సహాయకారిగా ఉంటుంది. పచ్చసొన తింటే ఐరన్, ఫోలేట్ లభిస్తాయి.



**వారంలో ఎన్ని?**

వారానికి ఏడు గుడ్లు తినడం మంచిది. కాకపోతే, టైప్ 2 డయాబెటిస్, అధిక హెచ్‌డీఎల్ (చెడు) కొలెస్ట్రాల్, గుండెజబ్బులు ఉన్నవాళ్లు మాత్రం గుడ్డు తెల్లసొననే తీసుకోవాలి. మెటబాలిక్ సిండ్రోమ్స్ ఉన్నవాళ్లయితే వారానికి 6 గుడ్ల వరకు తీసుకోవచ్చు. ఎంత ఆరోగ్యకరమైనా సరే గుడ్లను తాజా పండ్లు, కూరగాయలు, హోల్ గ్రెయిన్స్, లీన్ (తేలికపాటి) ప్రొటీన్లతో కలిపి తీసుకోవాలి. అంతేతప్ప మంచివని చెప్పి ఒక్క గుడ్ల మీదే ఆధారపడకూడదు. మితం తప్పితే అమృతమైనా విషమే అనే విషయం తెలిసిందే కదా

# నిద్రను మెరుగుపరిచే ఆహార పదార్థాలు



కొన్నిరకాల ఆహార పదార్థాలు ఆరోగ్యానికి భరోసా ఇస్తాయి. మరికొన్ని రోగాలను తగ్గిస్తే.. ఇంకొన్ని మానసిక ఉన్నతికి సాయపడతాయి. అలాగే.. నిద్రను మెరుగుపరిచే ఆహార పదార్థాలు ఉన్నాయి. కొన్నిరకాల ఆహార పదార్థాలు ఆరోగ్యానికి భరోసా ఇస్తాయి. మరికొన్ని రోగాలను తగ్గిస్తే.. ఇంకొన్ని మానసిక ఉన్నతికి సాయపడతాయి. అలాగే.. నిద్రను మెరుగుపరిచే ఆహార పదార్థాలు ఉన్నాయి. వాటిని క్రమం తప్పకుండా తీసుకుంటే.. కంటినిండా నిద్రపోవచ్చని నిపుణులు చెబుతున్నారు.చమోలీ టీ: ఈ హెర్బల్ టీ.. అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. ఇందులో 'అపిజెనిన్' అనే యాంటి ఆక్సిడెంట్ ఉంటుంది. ఇది నిద్రలేమికి కారణమయ్యే మెదడులోని కొన్ని గ్రాహకాలను అడ్డుకుంటుంది. తద్వారా నిద్రలేమిని తగ్గిస్తుంది.కివీ పండ్లు: 'సెరటోనిన్' అనేది మెదడులో ఉండే ఒక రకమైన రసాయనం. ఇది నిద్ర నాణ్యతలో కీలక పాత్ర పోషిస్తుంది. పడుకునే ముందు రెండు కివీ పండ్లు తీసుకుంటే.. సెరటోనిన్ ఉత్పత్తి పెరుగుతుంది. కాబట్టి, మంచినిద్ర పడుతుంది.వాల్‌నట్స్/బాదం: వీటిలో పుష్కలంగా లభించే మెగ్నీషియం.. కండరాల సడలింపునకు సాయపడుతుంది. నిద్ర నాణ్యతను మెరుగుపరుస్తుంది.అరటిపండ్లు: పొటాషియం, మెగ్నీషియంతో నిండిన అరటిపండ్లు కూడా నిద్రను ప్రోత్సహిస్తాయి.చేపలు: సాల్మన్, ట్యూనా, ట్రౌట్‌లాంటి చేపల్లో విటమిన్ డి పుష్కలంగా లభిస్తుంది. ఇది నిద్రరావడాన్ని ప్రోత్సహిస్తుంది.పాలు: పడుకునే ముందు ఓ గ్లాసు గోరువెచ్చని పాలు తాగితే.. ఇట్టే నిద్రపట్టేస్తుంది. పాలు.. ఆరోగ్యానికి ఎంతో మేలుచేస్తాయి.అదే సమయంలో.. నిద్రకోసం మరిన్ని చిట్కాలను పాటించాలి. రోజూ ఒకే సమయానికి నిద్రకు ఉపక్రమించాలి. గంట ముందే భోజనం ముగించేయాలి. రాత్రిపూట స్మార్ట్‌ఫోన్‌కు దూరంగా ఉండాలి. ఇక నిద్రకు భంగం కలిగించే కెఫీన్, ఆల్కహాల్ లాంటివాటికి దూరంగా ఉండాలి. రాత్రి భోజనం స్వల్పంగా చేయాలి.

# పిగ్మెంటేషన్‌కు చెక్!



యువతులను ఎక్కువగా వేధించే సమస్య.. పిగ్మెంటేషన్. బుగ్గలు, నుదురుపై ఏర్పడే ఈ నల్లటి మచ్చలు.. అమ్మాయిల ముఖ వర్చస్సును దెబ్బతీస్తాయి. వీటిని పోగొట్టుకునేందుకు రకరకాల క్రీములు వాడుతుంటారు. యువతులను ఎక్కువగా వేధించే సమస్య.. పిగ్మెంటేషన్. బుగ్గలు, నుదురుపై ఏర్పడే ఈ నల్లటి మచ్చలు.. అమ్మాయిల ముఖ వర్చస్సును దెబ్బతీస్తాయి. వీటిని పోగొట్టుకునేందుకు రకరకాల క్రీములు వాడుతుంటారు. అయితే, ఇంట్లో దొరికే పదార్థాలతోనే.. ఈ సమస్యకు చెక్ పెట్టొచ్చని సౌందర్య నిపుణులు చెబుతున్నారు.ఒక గిన్నెలో రెండు టేబుల్‌స్పూన్ల ఓట్‌మీల్, ఒక టేబుల్‌స్పూన్ పెరుగు, అర టేబుల్‌స్పూన్ టమాటా రసం వేసి.. బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని నల్లని మచ్చలపై రాసి.. 15-20 నిమిషాల తర్వాత కడిగేసుకోవాలి. టమాటాలో ఉండే సహజసిద్ధమైన బ్లీచింగ్ గుణాలు.. చర్మాన్ని శుభ్రపరుస్తాయి. ఓట్‌మీల్.. ఎక్స్‌ఫోలియేటింగ్ ఏజెంట్‌గా పనిచేస్తుంది. పిగ్మెంటేషన్‌ను తగ్గిస్తుంది. ఇక పెరుగు.. ముఖాన్ని మృదువుగా చేస్తుంది.కలబంద గుజ్జు, తేనె.. ఒక్కో టేబుల్‌స్పూన్ తీసుకోవాలి. ఇందులో రెండు టేబుల్‌స్పూన్ల బొప్పడి గుజ్జు వేసి.. ప్యాక్‌లాగా చేసుకోవాలి. దీన్ని పిగ్మెంటేషన్ ఉన్న చోట రాసి అరగంటపాటు ఆరనివ్వాలి. ఆ తర్వాత కడిగేసుకోవాలి. కలబందలోని సుగుణాలు.. చర్మంలో కొలాజెన్ స్థాయులను పెంచుతాయి. ముఖాన్ని మెరిపిస్తాయి. ఇక ముఖంపై మచ్చలను తొలగించడంలో తేనె సమర్థంగా పనిచేస్తుంది. బొప్పడిలో ఉండే పపైన్ అనే ఎంజైమ్.. చర్మంపైన నల్లని మచ్చలు, మొటిమలను తగ్గిస్తుంది.గుప్పెడు పుదీనా ఆకులను మెత్తటి పేస్ట్‌లా చేసుకోవాలి. దీన్ని పిగ్మెంటేషన్ ఉన్న ప్రాంతాల్లో అప్లయి చేసి.. 10-15 నిమిషాల తర్వాత కడిగేసుకోవాలి. చర్మానికి రక్త ప్రసరణను మెరుగుపరచడంలో పుదీనా సాయపడుతుంది.సోయాపాలు, నిమ్మరసం, టమాటా గుజ్జు ఒక టేబుల్‌స్పూన్ చొప్పున తీసుకొని.. మెత్తటి పేస్ట్‌గా చేసుకోవాలి. నల్లని మచ్చలమీద ఈ మిశ్రమాన్ని అప్లయి చేసి.. పది నిమిషాలపాటు సున్నితంగా మసాజ్ చేసుకోవాలి. ఆ తర్వాత 10-15 నిమిషాలు బాగా ఆరనిచ్చి.. చల్లటి నీళ్లతో కడిగేసుకుంటే సరి. టమాటాలో ఉండే లైకోపీన్ వంటి యాంటి ఆక్సిడెంట్లు.. చర్మాన్ని యూవీ కిరణాల నుంచి రక్షిస్తాయి. చర్మఆరోగ్యానికి భరోసా ఇస్తాయి.ఆరెంజ్ తొక్కలను ఎండబెట్టి.. పొడిగా చేసుకోవాలి. అందులో కొద్దిగా పచ్చిపాలు కలిపి మెత్తని పేస్ట్‌గా తయారు చేసుకోవాలి. ఈ మిశ్రమాన్ని పిగ్మెంటేషన్ ఉన్నచోట అప్లయి చేసుకొని.. ఇరవై నిమిషాల తర్వాత చల్లటి నీటితో కడిగేసుకోవాలి. ఆరెంజ్‌లో ఉండే విటమిన్ సి, యాంటి ఆక్సిడెంట్లు.. చర్మాన్ని కాంతిమంతంగా మారుస్తాయి.

# జుట్టుకు మునగాకు!



మునగ ఆకుల్లో పోషకాలు పుష్కలంగా లభిస్తాయి. ఇవి అనేక శారీరక సమస్యలను దూరం చేస్తాయి. జుట్టు ఆరోగ్యాన్ని కాపాడటంలోనూ ముందుంటాయి. మునగాకులో ప్రొటీన్, ఫైబర్, విటమిన్ బి6, సి, ఐరన్, జింక్, క్యాల్షియం సమృద్ధిగా లభిస్తాయి. అవన్నీ జుట్టు సమస్యలకు చక్కటిపరిష్కారం చూపుతాయి. మునగ ఆకుల్లో పోషకాలు పుష్కలంగా లభిస్తాయి. ఇవి అనేక శారీరక సమస్యలను దూరం చేస్తాయి. జుట్టు ఆరోగ్యాన్ని కాపాడటంలోనూ ముందుంటాయి. మునగాకులో ప్రొటీన్, ఫైబర్, విటమిన్ బి6, సి, ఐరన్, జింక్, క్యాల్షియం సమృద్ధిగా లభిస్తాయి. అవన్నీ జుట్టు సమస్యలకు చక్కటిపరిష్కారం చూపుతాయి. మునగాకుతో హెయిర్ ప్యాక్స్ తయారుచేసుకొని వాడితే.. అద్భుత ఫలితాలు కనిపిస్తాయి.

**తయారీ విధానం**

ఒక గిన్నెలో టేబుల్ స్పూన్ మునగాకు పొడి, టేబుల్ స్పూన్ ఉసిరి పొడిని తీసుకోవాలి. రెండిటినీ బాగా మిక్స్ చేసి.. కొద్దికొద్దిగా పెరుగు కలుపుతూ మెత్తని పేస్ట్ తయారు చేసుకోవాలి. ఈ మిశ్రమాన్ని కుదుళ్లకు పట్టేలా జుట్టుకు ప్యాక్ వేసుకోవాలి. అరగంట సేపు అలాగే ఉంచి.. గోరు వెచ్చని నీటితో శుభ్రం చేసుకోవాలి.అనేక ప్రయోజనాలుమునగాకులో యాంటి బ్యాక్టీరియల్, యాంటి ఫంగల్ గుణాలు పుష్కలం. ఇవి జుట్టు కుదుళ్లను ఆరోగ్యంగా ఉంచుతాయి. వెంట్రుకలు ఒత్తుగా పెరిగేందుకు సాయపడతాయి.ఇందులో ఉండే జింక్.. జుట్టు కుదుళ్లలోని సీబమ్‌ను క్రమబద్ధీకరిస్తుంది. దాంతో కుదుళ్లు తేమగా మారుతాయి. చుండ్రు, దురద వంటి సమస్యలను తరిమేస్తాయి.తెల్ల జుట్టు సమస్యకూ మునగాకు చక్కని పరిష్కారం. ఇందులో ఉండే యాంటి ఆక్సిడెంట్లు, విటమిన్ సి.. వెంట్రుకలు నెరవడానికి కారణమయ్యే ఫ్రీరాడికల్స్‌తో పోరాడతాయి.మునగాకులో ఉండే బెహెనిక్, ఓలియిక్ ఆమ్లాలు.. జుట్టు ఆరోగ్యానికి భరోసా ఇస్తాయి. కుదుళ్లలో ఇన్‌ఫ్లమేషన్, ఇతర సమస్యల్ని తగ్గిస్తాయి.

# వెనిగర్‌ని వాడేద్దాం



మార్కెట్‌లో దొరికే కూరగాయలు, ఆకుకూరలపై క్రిమిసంహారక మందుల అవశేషాలు ఎక్కువగా ఉంటున్నాయి. ఎంత శుభ్రం చేసినా.. కొన్నిసార్లు అలాగే ఉండిపోతుంటాయి. వార్కెట్‌లో దొరికే కూరగాయలు, ఆకుకూరలపై క్రిమిసంహారక మందుల అవశేషాలు ఎక్కువగా ఉంటున్నాయి. ఎంత శుభ్రం చేసినా.. కొన్నిసార్లు అలాగే ఉండిపోతుంటాయి. అలాంటప్పుడు.. వెనిగర్ కలిపిన నీటితో కూరగాయలు, ఆకుకూరలను శుభ్రం చేస్తే మంచి ఫలితం ఉంటుంది.కొత్తిమీర, పుదీనాను వెనిగర్ కలిపిన నీటిలో నానబెడితే.. ఎక్కువ రోజులు తాజాగా ఉంటాయి.వంటలకు పులుపు కావాలంటే.. కొద్దిగా వెనిగర్‌ను వాడుకోవచ్చు. దీనివల్ల వంట రుచి తగ్గకుండా ఉంటుంది. ముఖ్యంగా సలాడ్లు, గ్రేవీ వంటకాల్లో వెనిగర్ బాగా ఉపయోగపడుతుంది.మాంసం మెత్తగా ఉడకాలంటే.. వెనిగర్‌ను వాడాల్సిందే. మాంసానికి కొద్దిగా వెనిగర్ రాయడం వల్ల ముక్కలు మెత్తబడుతాయి. త్వరగా ఉడుకుతాయి. అంతేకాదు.. మాంసంలో ఉండే హానికరమైన బ్యాక్టీరియా, కొవ్వును తొలగించడంలోనూ వెనిగర్ సాయపడుతుంది. వెనిగర్‌తో మాంసం రుచి కూడా పెరుగుతుంది.కేవలం వంటలకు మాత్రమే కాదు.. వంటింటిని శుభ్రం చేయడంలోనూ వెనిగర్ ముందుంటుంది. కూరగాయలు తరిగే బోర్డ్, స్టీల్ పాత్రలు, గాజు వస్తువుల మీది మరకలు, దుమ్ము, నూనె జిడ్డును తొలగించడంలో వెనిగర్ సమర్థంగా పనిచేస్తుంది. నీటిలో కొద్దిగా వెనిగర్ కలిపి.. ఆయా వస్తువులను తుడిస్తే తళతళా మెరిసిపోతాయి. వెనిగర్‌ను సరిగ్గా వాడితే.. వంట పనులు వేగంగా పూర్తవుతాయి

# కుండను శుభ్రం చేద్దామిలా..



ఒకప్పుడు మట్టికుండను సామాన్యుడి ఫ్రిజ్ అనేవాళ్లు! కానీ, ఇప్పుడు సామాన్యుడి కంటే సంపన్నులే మట్టి పాత్రల్ని ఎక్కువగా ఇష్టపడుతున్నారు. మట్టికుండకు మళ్లీ ఆదరణ పెరగడం బాగానే ఉంది. ఒకప్పుడు మట్టికుండను సామాన్యుడి ఫ్రిజ్ అనేవాళ్లు! కానీ, ఇప్పుడు సామాన్యుడి కంటే సంపన్నులే మట్టి పాత్రల్ని ఎక్కువగా ఇష్టపడుతున్నారు. మట్టికుండకు మళ్లీ ఆదరణ పెరగడం బాగానే ఉంది. కానీ, వాడే వాళ్లు ఆశించే ఆరోగ్య ప్రయోజనాలు పొందాలంటే కొన్ని జాగ్రత్తలు కూడా పాటించాలని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు. మట్టికుండను కొన్న తర్వాత బాగా కడిగి, ఎండలో తడి ఆరిపోయేంత వరకు ఉంచాలని సూచిస్తున్నారు. కుండలో మంచినీళ్లు పోసిన తర్వాత ఇరవై నాలుగు గంటల్లోపు మాత్రమే వాటిని ఉపయోగించాలి. ఎందుకంటే, సాధారణ ఉష్ణోగ్రత వద్ద బ్యాక్టీరియా వేగంగా పెరుగుతుంది.కాబట్టి కుండలో పోసిన నీళ్లు 24 గంటల కంటే ఎక్కువగా నిల్వ ఉంటే తాగకూడదు. తప్పకుండా ఆ నీటిని పారబోసి కుండను శుభ్రంగా కడగాలి. నిల్వనీటిలో పెరిగే బ్యాక్టీరియా, ఆల్గే (నాచు వంటి సూక్ష్మజీవులు) కుండకు కూడా అంటుకుని ఉంటాయి. అవి పోయేందుకు గండ్ర ఉప్పుతో రుద్దాలి. కడిగేందుకు సాఫ్ట్‌గా ఉండే పీచు, గోరువెచ్చని నీటిని వాడాలి. ఇలా చేయడం వల్ల నీటిలో ఉండే రసాయనాలను మట్టికుండ గ్రహిస్తుంది. నీళ్లు స్వచ్ఛంగా ఉంటాయి. అలాగే వారానికి ఒకసారి నిమ్మరసంతో ఉప్పు లేదా బేకింగ్ సోడా కలిపి కడిగితే కుండలో ఉండే బ్యాక్టీరియా, ఆల్గేని పూర్తిగా తొలగించవచ్చు.

# చేతుల పరిశుభ్రత గురించి అపోహలు ఎన్నో..



వాటిని నివృత్తి చేసుకుందామిలా! చేతులు పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల ఎన్నో ఇన్ఫెక్షన్లు, రోగాలు వ్యాప్తి చెందకుండా నివారించవచ్చు. అయితే, దీని ప్రయోజనం అలా ఉంచితే చేతుల పరిశుభ్రత గురించి ఎన్నో అపోహలు ఉంటాయి. వాటిని నివృత్తి చేసుకుందాం. చేతులు పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల ఎన్నో ఇన్ఫెక్షన్లు, రోగాలు వ్యాప్తి చెందకుండా నివారించవచ్చు. అయితే, దీని ప్రయోజనం అలా ఉంచితే చేతుల పరిశుభ్రత గురించి ఎన్నో అపోహలు ఉంటాయి. వాటిని నివృత్తి చేసుకుందాంఎక్కువసేపు గ్లవ్స్ తొడుక్కోవడం వల్ల సురక్షితంగా ఉంటామని చాలామంది భ్రమలో ఉంటారు. నిజానికి గ్లవ్స్ తొడుక్కొని వస్తువులు ఇతరులకు ఇవ్వడం వల్ల ఒకరి నుంచి మరొకరికి ఇన్ఫెక్షన్ల ముప్పు ఎక్కువ. వండుతున్నప్పుడు, ఏవైనా వస్తువులు పట్టుకొన్నప్పుడు గ్లవ్స్ వాడుతుంటారు. అయితే, గ్లవ్స్ విడిచిపెట్టిన తర్వాత కూడా చేతులు శుభ్రం చేసుకోవాల్సిందే. అంతేకాదు గ్లవ్స్‌లో కూడా దుమ్ము, బ్యాక్టీరియా ఉండే అవకాశం ఉంది. ఇవి ఇతరులకు వ్యాపించవచ్చు. కాబట్టి, గ్లవ్స్ ధరించడం కంటే సబ్బుతో చేతులు కడుక్కోవడం మంచిది.హ్యాండ్ వాష్ పనితీరును నీటి ఉష్ణోగ్రత ఏమాత్రం మార్చదు. సూక్ష్మక్రిములు సబ్బు ప్రభావంతో చనిపోతాయి. నీళు అవి వేడివైనా, చల్లటివైనా సబ్బు వదిలిపోవడానికే అని గుర్తుంచుకోవాలి. చేతులు కడుక్కునే విషయంలో చల్లటి నీళ్ల కంటే వేడి నీళ్లు ప్రయోజనకరమని శాస్త్రీయమైన ఆధారాలైతే లేవు.హ్యాండ్ వాష్ (సబ్బు) స్థానాన్ని శానిటైజర్ భర్తీ చేయదు. సబ్బుతో చేతులు కడుక్కోవడంతో వచ్చే ఫలితం శానిటైజర్ ద్వారా ఒనగూరదు. అన్ని సూక్ష్మక్రిములతో పోరాటానికి సబ్బుతో చేతులు కడుక్కోవడం సమర్థంగా పనిచేస్తుంది. శానిటైజ్ చేసుకోవడం దీనికి ప్రత్యామ్నాయం కాదు. కాబట్టి, చేతులను సబ్బుతో కనీసం 20 సెకండ్లు కడుక్కోవాలి. ఇలా చేస్తే బ్యాక్టీరియా, ఇతర సూక్ష్మక్రిముల నుంచి తగిన రక్షణ లభిస్తుంది.చేతులను సరైన పద్ధతిలోనే కడుక్కోవాలి. అరచేతులు, వెనకభాగం, వేళ్ల మధ్య, బొటనవేలు, గోళ్ల భాగం, మణికట్టు ఇలా అన్ని భాగాలను సబ్బుతో కనీసం 20 సెకండ్లు కడుక్కోవాలి. ఆ తర్వాత శుభ్రమైన తువాలుతో తుడుచుకోవాలి. సరైన విధానం వైద్యుడి ద్వారా తెలుసుకొని ఆచరించడం మేలు.వాష్‌రూం తర్వాత వంటకుముందువాష్‌రూంకు వెళ్లివచ్చిన తర్వాత, వంటకు ముందు చేతులు కడుక్కోవాలని సాధారణంగా అనుకుంటారు. అయితే ఇది పరిసరాల్లో మనం ముట్టుకునే వస్తువులను బట్టి ఆధారపడి ఉంటుంది. రైళ్లు, బస్సులు, బాగా జనం ఉన్న ప్రదేశాలు, పెంపుడు జంతువులను తాకినప్పుడు, తలుపు హ్యాండిల్స్, ఫర్నిచర్, స్విచ్చులు, లిఫ్ట్ బటన్లు ఇలా ఎక్కువమంది వాడే వస్తువులను పట్టుకొన్నప్పుడు, మీ ముఖం, కండ్లు, ముక్కు తాకిన సందర్భాల్లో, గ్లవ్స్ ధరించడానికి ముందు ఆ తర్వాత కూడా చేతులు శుభ్రంగా కడుక్కోవాల్సిందే.

## మీరు ఎయిర్‌టెల్ సిమ్ వాడుతున్నారా? మీకో భారీ ఆఫర్.. అదేంటో తెలిస్తే ఎగిరి గంతులేస్తారు!




మీరు అర్హులైతే మీరు యాక్సిస్ బ్యాంక్ వెబ్‌సైట్ లేదా ఎయిర్‌టెల్ థాంక్స్ యాప్‌ను సందర్శించడం ద్వారా ఈ కార్డు కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. దీని వార్షిక రుసుము రూ. 500. కానీ మీరు ఒక సంవత్సరంలో రెండు లక్షల.. భారతి ఎయిర్‌టెల్ భారతదేశంలోని అతిపెద్ద టెలికాం కంపెనీలలో ఒకటి. ప్రీపెయిడ్-పోస్ట్‌పెయిడ్ సేవలతో పాటు, కంపెనీ బ్రాడ్‌బ్యాండ్ నెట్‌వర్క్‌ను కూడా అందిస్తుంది. మీరు మొబైల్ రీఛార్జ్, బ్రాడ్‌బ్యాండ్ బిల్లు లేదా %ఖుుం% రీఛార్జ్‌పై చాలా ఆదా చేయాలనుకుంటే అద్భుతమైన ఆఫర్ అందిస్తోంది. ప్రతి రీఛార్జ్‌పై 25 శాతం వరకు క్యాష్‌బ్యాక్ పొందవచ్చని చాలా మంది వినియోగదారులకు తెలియదు. ఎయిర్‌టెల్, యాక్సిస్ బ్యాంక్‌తో భాగస్వామ్యంతో ఎయిర్‌టెల్ యాక్సిస్ బ్యాంక్ క్రెడిట్ కార్డ్‌ను ప్రవేశపెట్టింది. ఈ కార్డు ప్రత్యేకత ఏమిటంటే, రీఛార్జ్‌ల వంటి యుటిలిటీ చెల్లింపులపై మీరు బంపర్ క్యాష్‌బ్యాక్ పొందుతారు. మీరు ఎయిర్‌టెల్ రీఛార్జ్‌లపై ఆదా చేయాలనుకుంటే ఈ కార్డ్ మీకు సరైన ఎంపిక అవుతుంది. దీనితో ఇతర కంపెనీల రీఛార్జ్‌లపై కూడా డిస్కౌంట్లు అందిస్తోంది. ఎయిర్‌టెల్ థాంక్స్ యాప్ సహాయంతో సబ్‌స్క్రైబర్లు రీఛార్జ్ చేసుకోవాలి. అలాగే ఎయిర్‌టెల్ యాక్సిస్ బ్యాంక్ క్రెడిట్ కార్డ్‌తో చెల్లిస్తే ఎయిర్‌టెల్ సేవలకు రీఛార్జ్ చేయడం ద్వారా ఫ్లాట్ 25 శాతం క్యాష్‌బ్యాక్ అందుబాటులో ఉంటుంది. అదే సమయంలో ఇతర రీఛార్జ్‌లపై 10 శాతం క్యాష్‌బ్యాక్ ప్రయోజనం కూడా అందిస్తోంది. ఈ క్యాష్‌బ్యాక్ 60 రోజుల్లో ప్రాసెస్ చేయబడుతుంది. అలాగే నేరుగా క్రెడిట్ స్టేట్‌మెంట్‌లో భాగం అవుతుంది.

### స్విగ్గీ-జొమాటోలో కూడా..

క్రెడిట్ కార్డ్ ప్రత్యేకత ఏమిటంటే దాని సహాయంతో Zomato, Swiggy, Bigbasket వంటి ప్లాట్‌ఫామ్‌లలో చెల్లింపు చేస్తే కస్టమర్‌లు 10 శాతం క్యాష్‌బ్యాక్ పొందుతారు. దీని సహాయంతో పెట్రోల్, డీజిల్‌పై కూడా 1 శాతం సర్‌ఛార్జ్ కూడా మాఫీ అవుతుంది. ఈ విధంగా రీఛార్జ్‌పై పొదుపు చేయడమే కాకుండా మీరు ఫుడ్ డెలివరీ, కిరాణా షాపింగ్‌లో కూడా డబ్బు ఆదా చేయవచ్చు. మీరు అర్హులైతే మీరు యాక్సిస్ బ్యాంక్ వెబ్‌సైట్ లేదా ఎయిర్‌టెల్ థాంక్స్ యాప్‌ను సందర్శించడం ద్వారా ఈ కార్డు కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. దీని వార్షిక రుసుము రూ. 500. కానీ మీరు ఒక సంవత్సరంలో రూ. 2 లక్షల కంటే ఎక్కువ ఖర్చు చేస్తే మీరు ఈ రుసుము చెల్లించాల్సిన అవసరం లేదు. ఇది కాకుండా మీరు సులభంగా రూ.500 కంటే ఎక్కువ ఆదా చేయవచ్చు.

## అమెజాన్‌కు పోటీగా ఫ్లిప్‌కార్ట్ గోట్ సేల్ అదిరే ఆఫర్లతో..




అమెజాన్‌కు పోటీగా ఫ్లిప్ కార్ట్ గోట్ సేల్‌ను అందిస్తోంది. వివిధ రకాల ఎలక్ట్రానిక్స్‌పై భారీ డిస్కౌంట్స్ లభిస్తుంది. స్మార్ట్ ఫోన్స్, టీవీలు, సౌండ్ బార్స్ వంటివి అతి తక్కువ ధరకే మీ సొంతం చేసుకోవచ్చు. ఇంకో ప్రత్యేకత ఏమిటంటే ఈ సేల్ అమెజాన్ ప్రైమ్ డే సేల్ మాదిరి కాకుండా అందరికీ అందుబాటులో ఉంది. అమెజాన్‌లో ప్రస్తుతం ప్రైమ్ డే సేల్ నడుస్తోంది. దీనికి పోటీగా ఫ్లిప్‌కార్ట్ గోట్ సేల్ ప్రారంభించింది. ఈ సేల్ ఈ నెల 17 వరకు కొనసాగుతుంది. దీన్ని ప్రత్యేకత ఏమిటంటే ఈ సేల్ అందరికీ అందుబాటులో ఉంది. అంటే ఎలాంటి సభ్యత్వం అవసరం లేదు. కానీ అమెజాన్ ప్రైమ్ డే సేల్ ప్రైమ్ సభ్యులకు మాత్రమే అందుబాటులో ఉంది. గోట్ సేల్‌లో వినియోగదారులు స్మార్ట్‌ఫోన్‌లు, వైర్‌లెస్ పరికరాలు, టాబ్లెట్‌లు, ల్యాప్‌టాప్‌లు సహా అనేక ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులపై భారీ డిస్కౌంట్స్ పొందవచ్చు. పవర్ బ్యాంకులు, స్మార్ట్ గాడ్జెట్‌లు, కెమెరాలు ఫ్లిప్‌కార్ట్ గోట్ సేల్‌లో అతి తక్కువ ధరకే వస్తున్నాయి. ఫ్లిప్‌కార్ట్ ప్లస్ సభ్యులకు శుక్రవారం నుంచే ఈ సేల్ అందుబాటులోకి వచ్చింది. దీంతో వారికి ముందుగానే షాపింగ్ చేసే అవకాశం లభించింది. ఈ సేల్‌లో బంపర్ డిస్కౌంట్‌లు, బ్యాంక్ ఆఫర్‌లను పొందవచ్చు. ఈ సేల్‌లో భాగంగా ఫ్లిప్‌కార్ట్ అనేక పెద్ద బ్యాంకులతో జతకట్టింది. వీటిలో యాక్సిస్ బ్యాంక్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్ ఉన్నాయి. ఈ బ్యాంకుల కార్డులను ఉపయోగిస్తే 10 శాతం తక్షణ డిస్కౌంట్ లభిస్తుంది. అదనంగా వినియోగదారులు ఫ్లిప్‌కార్ట్ సూపర్‌కాయిన్‌లను ఉపయోగించడం ద్వారా ఖర్చును తగ్గించుకోవచ్చు. అలాగే కొన్ని యూపీఐ చెల్లింపులలపై అదనపు డిస్కౌంట్‌లు అందుబాటులో ఉంటాయి.

### ప్రముఖ బ్రాండ్‌లపై భారీ డిస్కౌంట్లు

ఈ సేల్ ద్వారా యాపిల్, శామ్‌సంగ్, నథింగ్ వంటి బ్రాండ్‌ల ఉత్పత్తులపై భారీ డిస్కౌంట్‌లు లభిస్తున్నాయి. యాపిల్ ఐఫోన్ 16 లాంచ్ ధర రూ. 79,900.. కానీ ఈ సేల్‌లో రూ. 59,999 ధరకే కొనుగోలు చేయవచ్చు. మోటోరోలా ఎడ్జ్ 60 ప్రో రూ. 29,999కు ఉండగా.. ఈ సేల్‌లో రూ. 27,999కే కొనుగోలు చేయవచ్చు. నథింగ్ ఫోన్ 3ఏ ప్రో, నథింగ్ ఇయర్ సిరీస్, సీఎంఎఫ్ బడ్స్ ప్రో 2, నథింగ్ పవర్ 140%ఛార్జర్ అన్నీ తక్కువ ధరకే మీ సొంతం చేసుకోవచ్చు. ఈ సేల్‌లో మీ హోమ్ పార్టీని గ్రాండ్‌గా చేసుకోవడానికి మంచి సౌండ్ బార్‌ను కొనుగోలు చేయవచ్చు. ఎందుకంటే వీటిపై భారీ డిస్కౌంట్స్ లభిస్తున్నాయి. థామ్సన్ సౌండ్ బార్ సిరీస్ రూ. 2999 నుండి ప్రారంభమవుతుంది. ఎంఐవీఐ యొక్క సౌండ్ బార్ సిస్టమ్ రూ. 5,499కే అందుబాటులోకి వచ్చింది. మంచి ఆఫర్స్ ఉన్నాయి కాబట్టి మీరు ఓ లుక్కేసి నచ్చింది కొనేయండి.

## క్రెడిట్ కార్డ్డే దిక్కు!

**రూ.50,000లోపు వేతన జీవుల ధోరణి**

**93 శాతం క్రెడిట్ కార్డులపై ఆధారపడిన వారే**



తక్కువ ఆదాయ వర్గాల వారికి క్రెడిట్ కార్డులు ఆధారంగా మారుతున్నాయి. రూ.50,000లోపు ఆదాయం ఉన్న వేతన జీవుల్లో 93 శాతం మంది అవసరాల కోసం క్రెడిట్ కార్డులపై ఆధారపడుతున్నట్టు థింక్ 360.ఏఐ సంస్థ అధ్యయనంలో వెల్లడైంది. స్వయం ఉపాధిపై ఉన్న వారిలో 85 శాతం మంది క్రెడిట్ కార్డులను ఉపయోగిస్తున్నారు. ఉద్యోగం, స్వయం ఉపాధిలో ఉన్న 20,000 మంది వ్యక్తుల ఏడాది కాల ఆర్థిక తీరును అధ్యయనం చేసి థింక్ 360 ఈ వివరాలను విడుదల చేసింది.బై నౌ పే లేటర్ (బీఎన్‌పీఎల్/ఇప్పుడు కొని తర్వాత చెల్లించే సదుపాయం) సేవలను సైతం వీరు వినియోగిస్తున్నారు. స్వయం ఉపాధిలోని వారిలో 18%, వేతన జీవుల్లో 15% మంది బీఎన్‌పీఎల్‌ను వినియోగిస్తున్నారు. ఒకప్పుడు ఆకాంక్షలుగానే ఉన్న క్రెడిట్ కార్డులు, బీఎన్‌పీఎల్ సేవలు నేడు నిపుణుల నుంచి తాత్కాలిక ఉద్యోగుల వరకు.. ప్రతి ఒక్కరికీ నిత్యావసరంగా మారాయని థింక్360 వ్యవస్థాపకుడు, సీఈవో అమిత్‌దాస్ తెలిపారు. డిజిటల్ రుణాల్లో ఫిన్‌టెక్‌లు పోషిస్తున్న ముఖ్య పాత్రను కూడా ఈ సంస్థ తన నివేదికలో ప్రస్తావించింది.క్రెడిట్ కార్డు యూజర్ల సంఖ్య వేగంగా పెరుగుతోంది. ఈ ఏడాది మార్చి నాటికి యాక్టివ్ కార్డులు 10 కోట్ల మార్క్‌ను దాటగా.. వచ్చే ఐదేళ్లలో (2029 మార్చి నాటికి) 20 కోట్లకు పెరుగుతాయని ఇటీవల పీడబ్ల్యూసీ అంచనా వేసింది. యూపీఐ దెబ్బకు డెబిట్ కార్డుల వినియోగం గణనీయంగా తగ్గిపోయింది. చెల్లింపులకు వచ్చే సరికి యూపీఐ తర్వాత క్రెడిట్ కార్డుల హవాయే నడుస్తోంది. బ్యాంకు ఖాతాలో బ్యాలన్స్ ఉంటేనే యూపీఐ. బ్యాలన్స్ లేకపోయినా క్రెడిట్ (అరువు)తో కొనుగోళ్లకు క్రెడిట్ కార్డులు వీలు కల్పిస్తాయి. అందుకే వీటి వినియోగం పట్ల ఆసక్తి పెరుగుతూ పోతోంది. కానీ, క్రెడిట్ కార్డ్‌లను ఇష్టారీతిన వాడేయడం సరికాదు. ఇది క్రెడిట్ స్కోర్‌ను ప్రభావితం చేస్తుంది. భవిష్యత్‌లో రుణాల అర్హతకు గీటురాయిగా మారుతుంది. రుణ ఊబిలోకి నెట్టేసే ప్రమాదం లేకపోలేదు.

## ఈ బైక్ ఫుల్ ట్యాంక్‌తో 780 కి.మీ మైలేజీ.. ఫీచర్స్, ధర ఎంతో తెలుసా..?



హోండా యునికార్న్‌లో పూర్తిగా డిజిటల్ ఇన్‌స్ట్రుమెంట్ క్లస్టర్‌ను ఏర్పాటు చేశారు. దీనితో పాటు హెడ్‌ల్యాంప్‌లు, సర్వీస్ రిమైండర్, 15 వాట్ల టైప్ ఛార్జింగ్ పోర్ట్ కూడా ఈ మోటార్‌సైకిల్‌లో అందించింది. ఈ బైక్‌లో గేర్..గత సంవత్సరం చివరిలో కొత్త మోడల్ హోండా యునికార్న్‌ను భారత మార్కెట్లో ప్రవేశపెట్టారు.

మార్కెట్లో అందుబాటులో ఉన్న ఇతర బైక్‌లకు గట్టి పోటీనిచ్చేలా ఈ మోటార్‌సైకిల్‌లో అనేక కొత్త ఫీచర్లను చేర్చింది కంపెనీ. హోండా యునికార్న్ గత 20 సంవత్సరాలుగా మార్కెట్లో ఉంది. అయితే ఈ 20 సంవత్సరాలలో ఆటోమేకర్లు మోటార్ సైకిల్ డిజైన్‌లో ఎటువంటి మార్పులు చేయలేదు. హోండా యునికార్న్ ధర ఎంత? ఈ బైక్‌లో మీరు పొందే అప్‌డేట్ ఫీచర్ల గురించి తెలుసుకుందాం.

### ఈ లక్షణాలు హోండా యునికార్న్‌లో..

హోండా యునికార్న్‌లో పూర్తిగా డిజిటల్ ఇన్‌స్ట్రుమెంట్ క్లస్టర్‌ను ఏర్పాటు చేశారు. దీనితో పాటు హెడ్‌ల్యాంప్‌లు, సర్వీస్ రిమైండర్, 15 వాట్ల టైప్ ఛార్జింగ్ పోర్ట్ కూడా ఈ మోటార్‌సైకిల్‌లో అందించింది. ఈ బైక్‌లో గేర్ పొజిషన్ ఇండికేటర్, ఎకో ఇండికేటర్ కూడా ఉన్నాయి. మోటార్‌సైకిల్‌లోని ఈ కొత్త ఫీచర్లతో ఈ బైక్ అమ్మకాల ద్వారా హోండా తన మార్కెట్ వాటాను పెంచుకోవాలనుకుంటోంది.

### హోండా యునికార్న్ శక్తి ఏమిటి?

ఈ హోండా బైక్‌లో 163 సిసి సింగిల్ సిలిండర్, ఫ్యూయల్ ఇంజెక్టెడ్ పెట్రోల్ ఇంజిన్ ఉంది. ఈ బైక్‌లోని ఈ ఇంజిన్ 13 బిహెచ్‌పి పవర్‌ని ఇస్తుంది. అలాగే 14.6 ఎన్‌ఎమ్ టార్క్ ఉత్పత్తి చేస్తుంది. ఈ బైక్ ఇంజిన్‌లో 5-స్పీడ్ గేర్‌బాక్స్ ఉంది. దీనితో పాటు, 2 (ఆన్-బోర్డ్ డయాగ్నస్టిక్స్ 2) కూడా ఇన్‌స్టాల్ చేసింది. దీని కారణంగా ఈ బైక్ పరిమితి కంటే ఎక్కువ కాలుష్యం చేయదు. హోండా యునికార్న్ క్లెయిమ్ చేసిన మైలేజ్ లీటరుకు 60 కిలోమీటర్లు. దీని ఇంధన సామర్థ్యం 13 లీటర్లు. దీనిని పూర్తిగా ఛార్జ్ చేస్తే 780 కిలోమీటర్ల వరకు నడపవచ్చని నివేదికలు చెబుతున్నాయి.

### హోండా యునికార్న్ కొత్త మోడల్ ధర ఎంత?

ముంబైలో హోండా యునికార్న్ కొత్త మోడల్ ఆన్-రోడ్ ధర రూ. 1.34 లక్షల నుండి ప్రారంభమై రూ. 1.45 లక్షల వరకు ఉంటుంది. ఈ కొత్త హోండా బైక్ మార్కెట్లో మూడు రంగు ఎంపికలతో లభిస్తుంది. ఇది మ్యాట్ యాక్సిస్ గ్రే మెటాలిక్, పెర్ల్ ఇగ్నియస్ బ్లాక్, రేడియంట్ రెడ్ మెటాలిక్ కలర్లలో లభిస్తుంది.

## మీ ఫోన్ బ్యాక్ కవర్‌లో బ్యాంకు కార్డులు, నోట్లను పెడుతున్నారా? పెద్ద ప్రమాదమే!











కొన్నిసార్లు మీ ఫోన్ అధిక ఉష్ణోగ్రత కారణంగా వేడెక్కవచ్చు. ఎక్కువ సేపు ఎండలో ఫోన్ వాడకుండా ఉండండి. ఫోన్ ఛార్జ్‌లో ఉన్నప్పుడు ఏ కారణం చేతనైనా గేమింగ్ లేదా ఫోన్‌ని ఉపయోగించడం మానుకోండి. ఛార్జింగ్ పెట్టే సమయంలో వాడితే ఫోన్..

మీరు మీ ఫోన్ వెనుక కవర్‌పై నోటు, డబ్బు లేదా ఏదైనా పేపర్ వస్తువును ఉంచినట్లయితే జాగ్రత్తగా ఉండండి. లేకపోతే మీరు పెద్దగా నష్టపోవచ్చు. మీ ఫోన్ పేలిపోవచ్చు. గత కొన్ని నెలలుగా మొబైల్ ఫోన్లు పేలిపోతున్న కేసులు నమోదవుతున్నాయి . మీరు చేసే చిన్న చిన్న పొరపాట్లే దీనికి కారణమని చెప్పవచ్చు. వెలువడుతున్న నివేదికల ప్రకారం.. ఏటీఎం కార్డు, మెట్రోకార్డు, నగదును మొబైల్ వెనుక కవర్‌లో ఉంచుకోవడం కూడా ఖరీదైన, చౌక ఫోన్‌లు పేలడానికి ఒక కారణమని తెలుస్తోంది.

స్మార్ట్‌ఫోన్ వేడెక్కడానికి చాలా కారణాలు ఉన్నాయి. ఫోన్ మందపాటి కవర్‌తో ఉండటమే దీనికి ప్రధాన కారణం. దీనితో పాటు, కవర్ లోపల అనేక రకాల వస్తువులను ఉంచడం. మీరు ఫోన్‌పై మందపాటి వెనుక కవర్‌ను ఉంచి, ఆ కవర్‌పై వస్తువులను ఉంచినప్పుడు, గాలి గుండా వెళ్లేందుకు ఖాళీ ఉండదు. దీంతో ఫోన్ వేడెక్కడంతోపాటు పేలిపోయే అవకాశాలున్నాయని చెబుతున్నారు టెక్ నిపుణులు.

చాలా మందికి మెట్రో కార్డ్, కరెన్సీ నోటు లేదా ఇతర వస్తువులను ఫోన్ వెనుక కవర్‌పై ఉంచడం అలవాటు ఉంటుంది. కొంతమంది ఇది అదృష్టం అని భావిస్తుంటారు. కొందరికి వేరే కారణాలు ఉంటాయి. ఫోన్ కవర్‌పై చాలాసార్లు పేపర్ లేదా డబ్బు ఉంచితే, వైర్‌లెస్ ఛార్జింగ్‌లో సమస్య వస్తుంది. మీ ఈ అలవాటు మిమ్మల్ని ప్రమాదంలో పడేస్తుంది. ఫోన్‌ను ఛార్జింగ్ చేస్తున్నప్పుడు అది పూర్తిగా ఛార్జ్ అయ్యే వరకు పక్కన పెట్టాలి. ఛార్జింగ్‌లో ఉన్నప్పుడు ఫోన్‌ని ఉపయోగిస్తే, ఫోన్ వేడెక్కడం, పేలిపోయే ప్రమాదం ఉంది.

వీటిని గుర్తుంచుకోండి: మీకు ఫోన్‌లో బ్యాక్ కవర్ అవసరమైతే సన్నని, పారదర్శక కవర్ ఉంచండి. వైర్‌లెస్ ఛార్జింగ్‌లో సమస్య ఉండదు. ఫోన్ ఓవర్ హీటింగ్ సమస్యకు అతిపెద్ద కారణాలలో ఒకటి ఫోన్ కవర్ మందంగా ఉండటం, అలాగే ఫోన్ కవర్‌పై డబ్బు, ఏటీఎం కార్డ్, మెట్రో కార్డ్ ఉంచడం. మరొక కంపెనీ ఛార్జర్‌ని ఉపయోగించడం లేదా లోకల్ ఛార్జర్‌తో ఫోన్‌ను ఛార్జ్ చేయడం వల్ల మీ ఫోన్ హీట్ అవుతుంది. దీంతో ఫోన్ పేలిపోతుంది.

కొన్నిసార్లు మీ ఫోన్ అధిక ఉష్ణోగ్రత కారణంగా వేడెక్కవచ్చు. ఎక్కువ సేపు ఎండలో ఫోన్ వాడకుండా ఉండండి. ఫోన్ ఛార్జ్‌లో ఉన్నప్పుడు ఏ కారణం చేతనైనా గేమింగ్ లేదా ఫోన్‌ని ఉపయోగించడం మానుకోండి. ఛార్జింగ్ పెట్టే సమయంలో వాడితే ఫోన్ పేలిపోయే ప్రమాదం ఎక్కువ. ఫోన్‌ను ఛార్జ్ చేస్తున్నప్పుడు. దాని కవర్‌ను తీసివేయడం మంచిది.

ఫోన్ పేలిపోయే ముందు ఇలా చేయండి: మీ ఫోన్ వేడెక్కడం ప్రారంభించినప్పుడు వెంటనే దాన్ని స్విచ్ ఆఫ్ చేసి చల్లబరచండి. కొంత సమయం తరువాత ఫోన్‌ను ఆన్ చేసి దాన్ని ఉపయోగించండి. ఆ తర్వాత కూడా ఫోన్ వేడెక్కుతుంటే, ఫోన్ సెట్టింగ్‌లలో ఏ యాప్ ఎంత బ్యాటరీని ఉపయోగిస్తుందో చెక్ చేసి క్లియర్ చేయండి. అనవసరమైన అప్లికేషన్ ఉంటే, వెంటనే ఫోన్ నుండి అన్‌ఇన్‌స్టాల్ చేయండి.

## వచ్చే రెండు వారాల్లో 6 రోజులు బ్యాంకులు బంద్



వారపు సెలవులు మినహా, అన్ని సెలవులు స్థానికంగా ఉంటాయి. వీటికి ఒక రాష్ట్రం నుండి మరొక రాష్ట్రానికి సంబంధం లేదు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తో సహా భారతదేశం అంతటా ఉన్న అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ బ్యాంకులకు రెండవ.. వచ్చే వారం దేశంలోని వివిధ ప్రాంతాలలో 6 రోజుల బ్యాంకు సెలవులు ఉండబోతున్నాయి. వచ్చే వారం భారతదేశంలోని వివిధ రాష్ట్రాల్లో బెహ్ దింఖ్లామ్, హరేలా పండుగ, తిరోత్ సింగ్ వర్ధంతి, కేర్ పూజ, వారపు సెలవులు వంటి అనేక బ్యాంకు సెలవులు ఉన్నాయి. ప్రత్యేకత ఏమిటంటే, వారపు సెలవులు మినహా, అన్ని సెలవులు స్థానికంగా ఉంటాయి. వీటికి ఒక రాష్ట్రం నుండి మరొక రాష్ట్రానికి సంబంధం లేదు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తో సహా భారతదేశం అంతటా ఉన్న అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ బ్యాంకులకు రెండవ, దీనితో పాటు, ఈ సంవత్సరం జూలైలో మొత్తం ఏడు జాబితా చేయబడిన బ్యాంకు సెలవులు ఉన్నాయి. వచ్చే వారం ఏ రాష్ట్రంలో ఏ తేదీ సెలవు ఉంటుందో తెలుసుకుందాం.

**వచ్చే వారం బ్యాంకులకు సెలవులు:**

జూలై 14 (సోమవారం) బెహ్ దింఖ్లాం మేఘాలయలోని జైంతియా తెగ జరుపుకునే బెహ్ దింఖ్లాం సందర్భంగా షిల్లాంగ్‌లో బ్యాంకులు మూసి ఉంటాయి.

జూలై 16 (బుధవారం) హరేలా ఉత్తరాఖండ్‌లోని కుమావున్ ప్రాంతం మరియు హిమాచల్ ప్రదేశ్‌లోని కొన్ని ప్రాంతాలలో జరుపుకునే హరేలా పండుగ సందర్భంగా డెహ్రాడూన్‌లోని బ్యాంకులు మూసివేయబడతాయి.

జూలై 17 (గురువారం) షిల్లాంగ్‌లో బ్యాంకులు మూసి ఉంటాయి. ఖాసీ ప్రజల ముఖ్యులలో ఒకరైన తిరోత్ సింగ్ వర్ధంతి సందర్భంగా బ్యాంకులకు సెలవు.

జూలై 19 (శనివారం) కేర్ పూజ త్రిపురలో జరుపుకునే కేర్ పూజ సందర్భంగా అగర్తలాలో బ్యాంకులు మూసివేయబడతాయి.

ఇక ఆ వారంలో వరుసగా 2 రోజుల సెలవులు.. తెరపైకి సరికొత్త డిమాండ్

జూలై 20 (ఆదివారం) భారతదేశం అంతటా బ్యాంకులు మూసి ఉంటాయి.

జూలై 26 (శనివారం) నాల్గవ శనివారం కారణంగా భారతదేశం అంతటా బ్యాంకులకు సెలవు.

జూలై 27 (ఆదివారం) సాధారణంగా భారతదేశం అంతటా బ్యాంకులు మూసి ఉంటాయి.

జూలై 28 (సోమవారం) ద్రుక్పా త్షే-జే ద్రుక్పా త్షే-జే కోసం గాంగ్‌టక్‌లోని బ్యాంకులు బంద్. ఇది టిబెటన్ చంద్ర క్యాలెండర్‌లోని ఆరవ నెల నాల్గవ రోజున వచ్చే బౌద్ధ పండుగ.

అయితే ఈ బ్యాంకు సెలవులు అన్ని రాష్ట్రాలకు వర్తించవు. ఆయా రాష్ట్రాల్లో పండగలు, ఇతర కార్యక్రమాలను బట్టి బ్యాంకులు మూసి ఉంటాయని గమనించండి.

## జస్ట్ రూ.166తో కేవలం పదేళ్లలోనే కోటీశ్వరులు అయిపోవచ్చు..! ఈ ప్లాన్ ఫాలో అయిపోండి చాలు..

జుగల్ కాగ్రాడా అనే మ్యూచువల్ ఫండ్ డిస్ట్రిబ్యూటర్, పెట్టుబడి సలహాదారు 10 ఏళ్లలో కోటి రూపాయలు సంపాదించే ప్లాన్ గురించి వివరించారు. 12 శాతం వార్షిక రాబడితో, నెలవారీ పెట్టుబడి ద్వారా ఈ లక్ష్యాన్ని చేరుకోవచ్చు. రూ.5000 నుండి రూ.21000 వరకు వివిధ పెట్టుబడి ప్రణాళికల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.. కేవలం 10 ఏళ్లలో రూ.1 కోటి సంపదను కూడబెట్టుకోవచ్చు అంటే నమ్ముతారా? చాలా మంది నమ్మకపోయినా.. ఇది సాధ్యమే. మ్యూచువల్ పెట్టుబడి సలహాదారు అయిన జుగల్ కాగ్రాడా లింక్డ్ఇన్ ప్లాన్ గురించి వివరించారు. ఆ పోస్ట్ వైరల్‌గా మారింది. మధ్యతరగతి వాళ్లు స్థిరంగా పెట్టుబడి పెట్టే క్రమశిక్షణను పెంపొందించుకుంటే అటువంటి ఆర్థిక లక్ష్యం సాధ్యమే అంటున్నారు. పదేళ్లలో కోటి రుపాయలు కూడబెట్టుకోవడంపై ఆయన ఒక ప్లాన్ వివరించారు. 12 శాతం వార్షిక రాబడితో సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ ఉపయోగించి వివిధ నెలవారీ పెట్టుబడి ప్రణాళికలను పంచుకున్నారు. 25 సంవత్సరాలకు నెలకు రూ.5,000 = రూ.1 కోటి 15 సంవత్సరాలకు నెలకు రూ.13,000 = రూ.1 కోటి 10 సంవత్సరాలకు నెలకు రూ.21,000 = రూ.1 కోటి నెలకు రూ.5,000 అంటే రోజుకు రూ.166 మాత్రమే. నిజానికి చాలా మంది మధ్యతరగతి వారు రోజుకు రూ.166లను దుబారా ఖర్చులకు సులువుగా వాడేస్తుంటారు. అలా కాకుండా అవే రూ.166 లను పెట్టుబడిగా పెడితే.. కోటీశ్వరులు కావొచ్చు. అయితే ఇందు కోసం స్థిరమైన పెట్టుబడి పెట్టాలి. పెట్టుబడి రాబడి కాలక్రమేణా అదనపు రాబడిని ఉత్పత్తి చేసే సమ్మేళనం శక్తి సంపద సృష్టిలో కీలక పాత్ర పోషిస్తుంది. "ప్రజలు ఆదాయం లేకపోవడం వల్ల ధనవంతులుగా మారరు. వారికి ప్రణాళిక లేకపోవడం వల్ల వారు విఫలమవుతారు. మార్కెట్ తిరోగమనాల సమయంలో పెట్టుబడులను నిలిపివేయకుండా కూడా ఆయన హెచ్చరించారు.



అస్థిరత క్రమశిక్షణ కలిగిన పెట్టుబడిదారులకు ప్రయోజనం చేకూరుస్తుందని అన్నారు. "తక్కువ ధరలు అంటే మీరు అదే డబ్బుకు మరిన్ని యూనిట్లను పొందుతారు. ఆ విధంగా మీరు సంపదను వేగంగా పెంచుకుంటారు" అని ఆయన జోడించారు.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY

గురువారం 17 - 07 - 2025





# గ్లామరస్ లుక్‌లో అదరగొడుతున్న శ్రేయా చౌదరి



# అతడి మాటల్ని తప్పుగా అర్థం చేసుకుంటున్నారు

తన మాటలు, చేతలతో కాంట్రవర్సీలకు కేరాఫ్ అయిన విజయ్ దేవరకొండ ప్రస్తుతం చాలా సైలెంట్ అయిపోయాడు. మరో 15 రోజుల్లో ఇతడు నటించిన 'కింగ్డమ్' సినిమా థియేటర్లలో రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా నెమ్మదిగా ప్రమోషన్లు మొదలుపెట్టారు. నిర్మాత నాగవంశీ లేటెస్ట్‌గా ఓ ఇంటర్వ్యూ ఇచ్చారు. చిత్ర విశేషాలతో పాటు విజయ్ దేవరకొండని నెటిజన్లు టార్గెట్ చేయడం గురించి కూడా మాట్లాడారు. కారణం లేకుండానే అలా చేస్తున్నారని తన అభిప్రాయాన్ని చెప్పుకొచ్చారు. 'విజయ్ దేవరకొండని అందరూ తప్పుగా అర్థం చేసుకుంటున్నారు. అలానే కారణం లేకుండా అతడిని ఎందుకు టార్గెట్ చేస్తున్నారో నాకు అర్థం కావట్లేదు. 'రెట్రో' మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్?లో కావొచ్చు, రీసెంట్‌గా బాలీవుడ్ ఇంటర్వ్యూలో కావొచ్చు.. అతడు మాట్లాడింది వేరే అర్థం వచ్చేలా మార్చేస్తున్నారు' అని నాగవంశీ చెప్పుకొచ్చాడు. విజయ్ దేవరకొండ విషయానికొస్తే కెరీర్ ప్రారంభంలో పెళ్లి చూపులు, అర్జున్ రెడ్డి, గీతగోవిందం తదితర సినిమాలతో సక్సెస్ అందుకున్నాడు. దీంతో తర్వాత సినిమాల ప్రీ రిలీజ్ ఫంక్షన్లలో ఆటిట్యూడ్‌తో మాట్లాడేవాడు. ఈ విషయమై సోషల్ మీడియాలో గట్టిగానే ట్రోల్స్ వచ్చేవి. అందుకు తగ్గట్లు గత కొన్నేళ్లుగా ఇతడు చేసిన సినిమాలన్నీ బాక్సాఫీస్ దగ్గర ఏ మాత్రం ప్రభావం చూపలేకపోయాయి. మరీ ముఖ్యంగా గత రెండు చిత్రాలు లైగర్, ఫ్యామిలీ స్టార్ అయితే ఘోరమైన రిజల్ట్ అందుకున్నాయి. అందుకే ఇప్పుడు విజయ్ పూర్తిగా సైలెంట్ అయిపోయాడు. హిట్ కొట్టిన తర్వాత మాట్లాడుదాం అనుకుంటున్నారు. 'కింగ్డమ్'.. జూలై 31న థియేటర్లలోకి రానుంది. మరోవైపు రాహుల్ సంక్రిత్యాన్ తోఓ సినిమా, దిల్ రాజు నిర్మాణంలో 'రౌడీ జనార్ధన్' అని మరో మూవీ విజయ్ దేవరకొండ చేస్తున్నాడు. ఈ మూడు కూడా సక్సెస్ అయితేనే విజయ్ కెరీర్ పరంగా నిలబడతాడు. లేదంటే మాత్రం రేసులో వెనకబడిపోతాడు.

# ఆర్ఆర్ఆర్ చూసి.. 'వీళ్లతోనేనా నేను యాక్ట్ చేసింది' అని ఫీలయ్యా



జెనీలియా..ఒకప్పుడు టాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్. ఆమె కోసమే సినిమాకు వెళ్లిన సందర్భాలు కూడా ఉన్నాయి. బాయ్స్, సత్యం, బొమ్మరిల్లు, హ్యాపీ, రెడీ, ఢీ చిత్రాలు సూపర్ హిట్‌గా నిలవడంలో జెనీలియా కీలక పాత్ర పోషించింది. ముఖ్యంగా బొమ్మరిల్లు బ్లాక్ బస్టర్ హిట్ అయిందంటే కారణం.. హాసిని పాత్రలో జెనీలియా కనబర్చిన నటననే. ఇప్పటికీ జెనీలియా అనగానే అందరికి హాసిని పాత్రే గుర్తొస్తుంది. ఆ ఒక్క సినిమాతో జెనీలియా స్టార్ హీరోయిన్‌గా మారిపోయింది. ఆ తర్వాత ఎన్టీఆర్, బన్నీ, రామ్ చరణ్, రామ్ పోతినేని..ఇలా అప్పటి యంగ్ హీరోలందరితోనూ నటించింది. కెరీర్ పీక్స్‌లో ఉండగానే పెళ్లి చేసుకొని సినిమాలకు దూరమైంది. దాదాపు పదమూడేళ్ల తర్వాత మళ్లీ తెలుగు తెరపై కనిపించబోతుంది ఈ అల్లరి బ్యూటీ. ప్రముఖ వ్యాపారవేత్త గాలి జనార్ధన్ రెడ్డి కుమారుడు కిరీటి రెడ్డి హీరోగా నటిస్తున్న తొలి సినిమా 'జూనియర్'లో కీలక పాత్ర పోషిస్తోంది. ఈ నేపథ్యంలో తాజాగా జెనీలియా మీడియాతో మాట్లాడుతూ.. టాలీవుడ్ స్టార్ హీరోలైన ఎన్టీఆర్, రామ్ చరణ్, అల్లు అర్జున్‌లపై ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. వారితో కలిసి నటించినప్పుడు ఇంత గొప్ప స్టార్స్ అవుతారని ఊహించలేదని చెబుతోంది. ఇప్పుడు వాళ్లను స్టార్ హీరోలుగా చూస్తుంటే గర్వంగా ఉందన్నారు. 'ఆర్ఆర్ఆర్ సినిమాలో ఎన్టీఆర్, రామ్ చరణ్‌లను చూసి.. 'వీళ్లతోనేనా నేను నటించాను' అనుకున్నా. ఎన్టీఆర్ చాలా గొప్ప నటుడు అని ఎప్పుడు చెబుతుంటాను. నిజంగా ఆయన సినిమా ఇండస్ట్రీకి ఒక వరం అని చెప్పాలి. మూడు పేజీల డైలాగుని కూడా సింగిల్ టేక్‌లో చెబుతుంటాడు. రామ్ చరణ్ అమెజింగ్. అతనితో కలిసి ఆరెంజ్ సినిమా చేశాను. ఆర్ఆర్ఆర్‌లో ఆయన ఫెర్ఫార్మెన్స్ బాగుంది. ఇక అల్లు అర్జున్.. చాలా ఎనర్జిటిక్ పర్సన్. హ్యాపీ సినిమా షూటింగ్ సమయంలో ఆయన చాలా హుషారుగా ఉండేవాడు. ఇప్పుడు వీరందరిని పాన్ ఇండియా స్టార్స్‌గా చూస్తుంటే చాలా హ్యాపీగా ఉంది' అని జెనీలియా చెప్పుకొచ్చింది. అలాగే ఇటీవల మరణించిన కోటా శ్రీనివాస్‌రావు గురించి మాట్లాడుతూ.. 'ఆయన గొప్ప నటుడు. బొమ్మరిల్లు సినిమా షూటింగ్ సమయంలో ఆయన నుంచి చాలా నేర్చుకున్నాను. ఎలా నటించాలో చెప్పేవారు. ఆయనతో కలిసి రెడీ కూడా చేశాను. ఆయన మరణవార్త వినగానే దిగ్భ్రాంతికి గురయ్యాను. అంతగొప్ప నటుడితో స్క్రీన్ షేర్ చేసుకునే అవకాశం రావడం నా అదృష్టం' అని జెనీలియా చెప్పింది.

# వార్2లో ఆ సీన్‌కి బొమ్మ చిరిగిపోవడం ఖాయమట.. నాగ వంశీ కామెంట్స్‌కి అంచనాలు పీక్స్‌కి

ఇండియన్ సినిమా స్థాయిని అంతర్జాతీయ ప్రమాణాలకు తీసుకెళ్లే లక్ష్యంతో యష్ రాజ్ ఫిలింస్ నిర్మిస్తున్న భారీ మల్టీ స్టారర్ చిత్రం వార్ 2. ఇప్పుడు ఈ మూవీ కోసం ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. హృతిక్ రోషన్, ఎన్టీఆర్ కలిసి నటిస్తున్న ఈ చిత్రానికి సంబంధించి తాజా వివరాలు సినిమాపై అంచనాలను మరింత పెంచుతున్నాయి. ఇప్పటికే సినిమా షూటింగ్ పూర్తి కాగా, టీజర్ విడుదల తరువాత కొంత మేర నెగెటివ్ రెస్పాన్స్ వచ్చింది. ప్రమోషన్స్ ముమ్మరంగా మొదలవకపోవడం కూడా అభిమానుల్లో నిరాశ కలిగించింది. తాజాగా ఈ సినిమాను తెలుగులో విడుదల చేయనున్న సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ అధినేత సూర్యదేవర నాగవంశీ చేసిన కామెంట్లు మళ్లీ హైప్‌ను క్రియేట్ చేశాయి. ఇటీవల ఒక ఇంటర్వ్యూలో నాగవంశీ మాట్లాడుతూ, ఎన్టీఆర్ ఇంట్రడక్షన్ సీన్ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "ఆ సీన్ బాగా వచ్చింది. స్క్రీన్ చిరిగిపోతుంది!" అంటూ ఎన్టీఆర్ మాస్ ఎంట్రీపై భారీ క్రేజ్‌ను క్రియేట్ చేశారు. అభిమానులు ఆ సీన్ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అంతేకాదు, ఈ సినిమా రైట్స్ ఎందుకు దక్కించుకున్నారనే ప్రశ్నకు ఆయన ఇచ్చిన సమాధానం మరింత ఆసక్తికరంగా ఉంది. "హృతిక్ – ఎన్టీఆర్ స్క్రీన్ షేర్ చేసుకుంటారనే ఆలోచనే నాకు బేస్. వారిద్దరి మధ్య వార్ ఎలా ఉంటుందో చూడాలని ఈ సినిమాను తీసుకున్నాను అని నాగవంశీ వెల్లడించారు. ఈ సినిమాకు 'బ్రహ్మాస్త్ర' ఫేమ్ అయాన్ ముఖర్జీ దర్శకత్వం వహిస్తున్నాడు.



Editor, printed and owned by Bommarboyina Venkanna, Associate Editor K Rajendra Prasad "office: Amber Nagar, Parshigutta, Secundrabad, Cell.no: 099592 36324, 9912824332